
ఆంధ్రజ్యోతి
ANDHRAJYOTHY
ఖమ్మం
KHAMMAM
బుధవారం, 19 ఫిబ్రవరి 2025





ఏసీబీ దాడుల్లో పట్టుబడిన కొమరారం రేంజర్ ఉదయ్‌కుమార్, బీట్ ఆఫీసర్ హరిలాల్

'మట్టి'కరిచిన అక్రమార్కులు

- రూ.30 వేల లంచం తీసుకుంటూ ఏసీబీకి పట్టుబడిన అటవీశాఖ రేంజర్, బీట్ ఆఫీసర్
- మట్టి తోలకాలకు అనుమతి ఇచ్చేందుకు లంచం వేధింపులు
- విసిగి వేసారి ఏసీబీని ఆశ్రయించిన కాంట్రాక్టర్
- కొమరారం అటవీశాఖ కార్యాలయంలోనే రెడ్‌హ్యాండెడ్‌గా పట్టివేత

ఇల్లెందు రూరల్, ఫిబ్రవరి 18 (ఆంధ్రజ్యోతి): పాపం పండింది.. లంచగొండుల ఆట ముగిసింది.. ముడుపులిస్తే చాలు నిబంధనలను తుంగలో తొక్కే అధికారులకు మరో గుణపాఠం అనుభవంలోకి వచ్చింది. భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో లంచం తీసుకుంటూ ఇద్దరు ఫారెస్ట్ అధికారులు మంగళవారం ఏసీబీ అధికారులకు చిక్కారు. రోడ్డు పనుల నిమిత్తం గ్రావెల్ తోలకాలకు పర్మిషన్ ఇచ్చేందుకు రూ.30వేల లంచం తీసుకుంటూ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఇల్లెందు మండలం కొమరారం ఫారెస్ట్ రేంజర్ రెంటాల ఉదయ్‌కుమార్, మాణిక్యారం ఫారెస్ట్ బీట్‌ఆఫీసర్ నూనవత్ హరిలాల్ ఏసీబీకి రెడ్‌హ్యాండెడ్‌గా పట్టుబడ్డారు. ఖమ్మం ఏసీబీ డీఎస్పీ వై.రమేష్ తెలిపిన వివరాల ప్రకారం.. ఇల్లెందు మండలంలోని సర్వేతండా గ్రామానికి చెందిన జగదీష్ అనే రోడ్డు కాంట్రాక్టర్ బొయితండా గ్రామం నుంచి (మిగతా 6వ పేజీలో)



మహ్మద్ అజీజ్ (ఫైల్)

బెట్టింగ్‌లతో అప్పులపాలై..

- ఒత్తిళ్లు భరించలేక యువకుడి ఆత్మహత్య
- రూ.20 లక్షల వరకు అప్పులు చేసినట్టు వెల్లడి
- ఆత్మహత్యకు ముందు సెల్ఫీ వీడియో

ఖమ్మం క్రైం, ఫిబ్రవరి 18 (ఆంధ్రజ్యోతి): బెట్టింగ్‌లకు అలవాటు పడి, చేసిన అప్పులు తీర్చలేక ఓ యువకుడు ఉరేసుకుని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. ఈ సంఘటన ఖమ్మం నగరంలో మంగళవారం జరిగింది. స్థానికుల కథనం ప్రకారం.. నగర శివారులోని వైఎస్ ఆర్ నగర్ కాలనీకి చెందిన మహ్మద్ అజీజ్ (27) హైదరాబాద్‌లో ఓ ప్రైవేటు సంస్థలో సివిల్ ఇంజనీర్‌గా పనిచేసేవాడు. హైదరాబాద్‌లో ఉంటున్న సమయంలో ఆన్‌లైన్, ఆఫ్‌లైన్ బెట్టింగులకు అలవాటుపడ్డాడు.

నెలవారీ జీతం డబ్బులను బెట్టింగ్‌లో పెట్టి నష్టపోయాడు. అప్పులు కూడా చేశాడు. అప్పుల విషయం తండ్రి మొహినొద్దీన్‌కు తెలియడంతో ఆయన సుమారు రూ.5లక్షలకుపైగా అప్పులు తీర్చాడు. అయితే అజీజ్ తన బలహీనతను అధిగమించలేక మరలా బెట్టింగ్‌లకు పాల్పడి సుమారు రూ.20లక్షల వరకు అప్పులు చేశాడు. ఈ క్రమంలో అవి కట్టాలని అప్పు ఇచ్చిన వారు ఒత్తిడి చేస్తుండటంతో మూడు నెలల క్రితం ఉద్యోగం మానేసి ఖమ్మం శివారులోని వైఎస్‌ఆర్ నగర్‌లోని తన నివాసానికి వచ్చి ఒక్కడే ఉంటున్నాడు.

తండ్రి మొహినోద్దీన్ కూలి పనులు చేసుకుంటూ భార్యతో కలిసి నగరంలోని రోటరీనగర్‌లో నివాసం ఉంటున్నాడు. ఇటీవల అప్పులు ఇచ్చిన వారు (మిగతా 6వ పేజీలో)



రాష్ట్ర ప్రభుత్వం అమలుచేస్తున్న రైతుభరోసా పథకం అయోమయం, గందరగోళంగా తయారైంది. ఇప్పటికీ మూడు విడతలుగా ఎకరం, రెండెకరాలు, మూడెకరాల చొప్పున రైతుభరోసా జమ చేశామని ప్రభుత్వం ఆర్భాటంగా ప్రకటించినప్పటికీ ఆచరణలో మాత్రం అందుకు భిన్నమైన పరిస్థితులు నెలకొన్నాయి. ఈ రైతు భరోసా డబ్బులు ఎకరాల వారీగా జమ చేశారా...? లేక సర్వేనెంబర్ల వారీగా రైతుల ఖాతాల్లో జమ చేశారా అనే విషయం తెలియక గందరగోళం నెలకొంది.

రైతు భరోసా.. ఇదేమి గోస?

డబ్బుల జమపై అన్నదాతల్లో అసంతృప్తి

- ఏ పద్ధతి ప్రకారం అమలు చేస్తున్నారో అంతుబట్టని వైనం
- ఎకరం ఉన్న రైతులకూ పూర్తిగా జమకాని డబ్బులు
- ఆన్‌లైన్‌లో ఓపెన్‌కాని రైతుభరోసా డ్యాష్‌బోర్డు
- మసకబారుతున్న ప్రభుత్వ ప్రతిష్ట

వైరా, ఫిబ్రవరి 18 (ఆంధ్రజ్యోతి): ఒక ఎకరం భూమి ఉన్న రైతుకు ఆ భూమిలో సగానికి కూడా రైతుభరోసా జమకాలేదు. ఎక్కువ భాగం రైతుల పరిస్థితి అగమ్యగోచరంగా తయారైంది. దాంతో రైతుభరోసా కాస్తా కోతల భరోసాగా మారిందని రైతులు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికే పూర్తిస్థాయిలో రూ.రెండులక్షల రుణమాఫీ అమలుకు నోచుకోకపోవడం, సన్నం ధాన్యానికి నెలలతరబడి ఇంతవరకు బోనస్ సొమ్ము రాకపోవడంతో తీవ్ర అసంతృప్తితో ఉన్న రైతులు ఇప్పుడు రైతు భరోసాలో కోతలు పెడుతుండటం వలన తీవ్ర ఆగ్రహంగా ఉన్నారు.

నిలిచిపోయిన సేవలు

మూడెకరాల వరకు రైతుభరోసా సొమ్ములను రైతు ఖాతాల్లో జమచేసినట్లు ప్రభుత్వం ప్రకటించిన నేపథ్యంలో మూడెకరాల్లోపు భూములున్న తమ ఖాతాల్లోకి ఇంతవరకు డబ్బు జమ కాకపోవడంతో అనేకమంది రైతులు ఏవోలు, ఏఈవోల వద్దకు క్యూకట్టారు. అయితే తమ వద్దనున్న రైతుభరోసా డాష్‌బోర్డులో ఉన్న వివరాలు చూసి వారికి వివరించేందుకుగాను వ్యవసాయశాఖ అధికారులు ప్రయత్నించగా మంగళవారం డాష్‌బోర్డు ఆప్షన్ లేకుండా పోయింది. సోమవారం నుంచే రైతుభరోసాకు చెందిన సర్వర్ డౌన్ అయింది. దాంతో డాష్‌బోర్డులో సెర్చ్ ఫార్మర్ ఆప్షన్ లేకపోవడంతో రైతులకు వ్యవసాయశాఖ అధికారులు సమాచారం ఇవ్వలేని దుస్థితి నెలకొంది.

గతనెల 26న పైలెట్ ప్రాజెక్టుగా..

గతనెల 26న సీఎం రేవంత్‌రెడ్డి, మంత్రులు, ఎమ్మెల్యేలు ఇందిరమ్మ ఇళ్లు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రేషన్‌కార్డులతోపాటు రైతు భరోసాను తమ తమ నియోజకవర్గాల పరిధిలోని ఒక్కో మండలంలోని ఒక్కో గ్రామంలో పైలెట్ ప్రాజెక్టు కింద లబ్ధిదారులకు పంపిణీ చేశారు. ఆతర్వాత రైతుల నుంచి వచ్చిన విమర్శలతో గతనెల చివర్లో ఒక ఎకరానికి ఆతర్వాత రెండెకరాలకు, రెండురోజుల కిందట మూడెకరాలకు రైతుభరోసా సొమ్ము విడుదల చేశారు. మూడెకరాల్లోపు ఉన్న చాలామంది రైతులకు రైతుభరోసా జమకాలేదు. వైరా మండలంలోని తాపూటిడిలో కొండపల్లి నారాయణకు 39కుంటల భూమి ఉండగా 22కుంటల భూమికి మాత్రమే రూ.3350 జమ అయింది. గరికపాడులో అయిలూరి సత్యనారాయణ రెడ్డికి 25కుంటల భూమి ఉండగా కేవలం ఐదుకుంటల భూమికి మాత్రమే రూ.750 జమ అయ్యాయి. ఇదే గ్రామంలో రజని అనే రైతుకు రెండెకరాలు ఉండగా కేవలం రూ.4వేలు మాత్రమే జమ అయ్యాయి. విప్పలమడకలో వీరపనేని ఉషారాణికి 1.38ఎకరాల భూమి ఉండగా 16కుంటల భూమికి రైతుభరోసా రాలేదు. అదే గ్రామంలో శ్రీనివాసరావు అనే రైతుకు 2.21ఎకరాల భూమి ఉండగా 1.18భూమికి మాత్రమే రైతుభరోసా వచ్చింది.

ఖానాపురంలో ఒక మహిళకు 1.39ఎకరాల భూమి ఉండగా ఒక ఎకరానికి మాత్రమే రూ.6వేల రైతుభరోసా వచ్చింది. మండలంలోని గన్నవరం గ్రామానికి చెందిన అధికార పార్టీ నాయకుల పరిస్థితి కూడా ఇలానే తయారైంది. నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ మాజీ నేతకు కూడా రెండెకరాల భూమి ఉండగా సగం భూమికి మాత్రమే రైతుభరోసా వచ్చింది. ఒక రైతుకు ఎకరం, రెండెకరాల భూమి ఉన్నప్పటికీ ఆభూములకు వేర్వేరు సర్వేనెంబర్లుండగా కొన్ని సర్వేనెంబర్లకు కోత పెట్టి పెట్టి పంట భూమికి మాత్రమే రైతుభరోసా జమ చేశారు. జిల్లాల్లోని అన్నిచోట్లా ఇదే పరిస్థితి ఉంది.

1.39ఎకరాలే ఉన్నా భరోసా రాలేదు

గాలి శైలజ, రైతు, గరికపాడు



నా పేరుతో 1.39ఎకరాల భూమి ఉంది. ఇప్పటికీ మూడెకరాల వరకు రైతుభరోసా ఇచ్చామని ప్రభుత్వం ప్రకటించింది. నాకు ఇంతవరకు భరోసా సొమ్ము రాలేదు.

రూ.15వేలకు రూ.10వేలే వచ్చాయి

నల్లాటి మురళీమోహన్, రైతు, గరికపాడు



నాకు 2.20ఎకరాల భూమి ఉంది. రూ.పది వేలు మాత్రమే రైతు భరోసా సొమ్ము జమ అయింది. గ్రామంలో అనేక మంది రైతులకు ఉన్న భూముల కంటే సగం భూములకే రైతు భరోసా వచ్చింది. సర్వేనెంబర్ల వారీగా భరోసా ఇస్తున్నారా...? లేక విస్తీర్ణం ప్రకారం భరోసా సొమ్ము ఇస్తున్నారా తెలియదు.

కౌలు రైతు ఆత్మహత్య

- పొలం ఎండిపోతుండటంతో మనస్తాపం



ఎల్లయ్య (ఫైల్)

చింతకాని, ఫిబ్రవరి 18(ఆంధ్రజ్యోతి): మాగాణి పంట ఎండిపోతుండటంతో మనస్తాపంతో మండల పరిధిలోని లచ్చగూడెం గ్రామానికి చెందిన కౌలు రైతు నెర్సుల ఎల్లయ్య (45) పురుగుల మందు సేవించి మంగళవారం ఆత్మహత్యకు పాల్పడ్డాడు. మృతుడు లచ్చగూడెం గ్రామంలో మూడు ఎకరాలు కౌలుకు తీసుకుని మాగాణి పంట సాగు చేస్తున్నాడు. కౌలుకు చేస్తున్న పొలం సాగర్ ఆయకట్టుకు చివరి భాగాన ఉండటం, భూగర్భ జలాలు తగ్గిపోయి వ్యవసాయ బావిలో నీరు లేకపోవడంతో మాగాణికి నీరు పారడంలేదు. పక్కన ఉన్న రైతుల సహాయంతో వారి వ్యవసాయ బావుల నుంచి నీరు పారించేందుకు (మిగతా 6వ పేజీలో)

ఉక్కు ఫ్యాక్టరీ నిర్మిస్తాం

- రాష్ట్ర ప్రభుత్వం ప్రాజెక్టు రిపోర్టు పంపాలి
- బీఆర్ఎస్, కాంగ్రెస్ రెండూ మోసం చేశాయి
- మధ్య తరగతి వారికి అండగా మోదీ ప్రభుత్వం
- బీజేపీ నేత, మల్కాజ్‌గిరి ఎంపీ ఈటల రాజేందర్



ఖమ్మం, ఫిబ్రవరి18 (ఆంధ్రజ్యోతి): బయ్యారం ఉక్కు ఫ్యాక్టరీ ఏర్పాటుకు కేంద్ర ప్రభుత్వం సిద్ధంగా ఉందనీ, రాష్ట్రం ప్రాజెక్టు రిపోర్టు తయారు చేసి పంపాలని బీజేపీ నేత, మల్కాజ్‌గిరి ఎంపీ ఈటల రాజేందర్ అన్నారు. టీచర్ ఎమ్మెల్సీ అభ్యర్థి సరోత్తంరెడ్డి గెలుపుకోసం నిర్వహిస్తున్న ఎన్నికల ప్రచారంలో భాగంగా ఆయన ఖమ్మం వచ్చారు. ఈ సందర్భంగా ఆయన మంగళవారం విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ కాజీపేట కోచ్‌ఫ్యాక్టరీ ఏర్పాటు చేసింది, రామగుండం ఎరువుల కర్మాగారకలను సాకారం చేసినంది బీజేపీనేనన్నారు. భారత ప్రభుత్వ నిర్ణయాలు చాలా స్పష్టంగా ఉన్నాయనీ, మేక్ ఇన్ ఇండియా, మేడ్ ఇన్ ఇండియా పాలసీతో మోదీ పాలన సాగుతోందన్నారు. బడ్జెట్‌లో రూ. 1.50 లక్షల కోట్లను పరిశ్రమల ఏర్పాటు కోసం రాష్ట్ర ప్రభుత్వాలకు కేటాయించిన ఘనత బీజేపీదన్నారు. 317 జీవో తెచ్చి కేసీఆర్ టీచర్ల బతుకుల్లో మట్టి కొట్టారనీ, దాన్ని సవరిస్తానని చెప్పిన (మిగతా 6వ పేజీలో)



స్వామి వారి గిరి ప్రదక్షిణ



పాల్గొన్న భక్తులు

జయహో... లక్ష్మీనరసింహా!

- నగరంలో కనులపండువగా స్తంభాద్రి గిరి ప్రదక్షిణ
- గుట్ట చుట్టూ గుబాళించిన ఆధ్యాత్మిక సౌరభం
- 2 కి.మీ. పొడవునా మార్మోగిన స్వామి నామకీర్తన

6


'నవమి' నాటికైనా మోక్షం లభించేనా ?

- ముందుకు సాగని భద్రాద్రి రామాలయ అభివృద్ధి పనులు
- ఇప్పటికే భూసేకరణ సర్వే నివేదిక అందించిన అధికారులు
- పరిహారం నిధుల విడుదల కోసం ఎదురుచూపులు



భద్రాచలం, ఫిబ్రవరి 18(ఆంధ్రజ్యోతి): దక్షిణ అయోధ్యగా విరాజిల్లుతున్న భద్రాచలంలోని సీతారామచంద్రస్వామి దేవస్థానం అభివృద్ధి పనులకు ఈ ఏడాది శ్రీరామనవమి సమయం నాటికైనా మోక్షం లభించేనా అని భక్తులు ఎదురు చూస్తున్నారు. గత ఏడాది మార్చి 11న ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి భద్రాద్రి రామాలయాన్ని దర్శించిన క్రమంలో రామాలయ అభివృద్ధికి సమగ్ర ప్రణాళిక రూపొందించాలని, ఎన్ని నిధులైనా వెచ్చించేందుకు తాము సిద్ధమని నాడు ప్రకటించారు. ఈ క్రమంలో రామాలయం అభివృద్ధి కోసం భూసేకరణ చేపట్టేందుకు సర్వే నిర్వహించి 43 ఇళ్లు తొలగించాల్సి ఉంటుందని తేల్చారు.

ఈ క్రమంలో 2024 సెప్టెంబరులో ఆలయాభివృద్ధి పనులు చేపట్టేందుకు రూ.60.20కోట్ల ప్రత్యేక అభివృది నిధులను మంజూరు చేస్తూ రాష్ట్ర ప్రభుత్వ అప్పటి ప్రత్యేక కార్యదర్శి సందీప్‌కుమార్ సుల్తానియా జీవో 246ను జారీ చేశారు. దీంతో రామాలయ అభివృద్ధి పనుల భూ సేకరణకు అధికారిక ఆమోదముద్ర లభించడంతో 2024-25 ఆర్థిక సంవత్సరంలో ప్రత్యేక అభివృద్ధి నిధుల్లో (మిగతా 6వ పేజీలో)



మిర్చి జోరు ధర బేజారు

- మిర్చి రైతులకు నష్టాల ఘాటు
- 2023లో అత్యధికంగా క్వింటాలుకు రూ.25,500
- ప్రస్తుతం రూ.13వేల లోపే..
- గత ఏడాదితో పోలిస్తే సగానికి పడిపోయిన ధర
- అంతర్జాతీయంగా డిమాండ్ తగ్గడమే ప్రధాన కారణం
- దేశీయంగా 'తేజ' మిర్చిని దెబ్బకొట్టిన కర్ణాటక 'బ్యాడిగీ' రకం

ఖమ్మం మార్కెట్, ఫిబ్రవరి 18(ఆంధ్రజ్యోతి): 'మూలిగే నక్కపై తాటిపండు' పడ్డ చందంగా తయారైంది మిర్చి రైతుల పరిస్థితి.. ఆరుగాలం కష్టించి చీడపీడలను ఎదుర్కొని పండించిన పంటకు మార్కెట్‌లో కనీస గిట్టుబాటు ధర దక్కకపోవడంతో అప్పులు ఊబిలో చిక్కు కునే పరిస్థితులు తలెత్తాయి. 2023లో క్వింటాలు అత్యధికంగా క్వింటాలుకు రూ.25,500 పలికిన మిర్చి ధర ప్రస్తుతం సగానికి పడిపోయి రూ.13వేలకి చేరడంతో మిర్చిరైతుల ఆశల ఆవిరయ్యాయి. గత ఏడాది భారీగా ధర పలకడంతో అనేకమంది రైతులు మిర్చి సాగువైపు మళ్లీ అప్పులు తెచ్చి మరీ ఎకరానికి రూ.లక్ష నుంచి లక్షన్నర వరకు పెట్టుబడి పెట్టారు. వాతావరణ పరిస్థితులతో పంటపై నల్లి, వైరస్ లాంటి తెగుళ్ల దాడిచేసినా వాటిని ఎదుర్కొని పంటను కాపాడారు. అయినా ఈ ఏడాది కొంత దిగుబడి తగ్గడంతో రైతులు కొంత దిగులు చెందారు. అయితే అష్టకష్టాలు పడి పండించిన పంటను మార్కెట్‌కు తీసుకొచ్చిన తరువాత అక్కడ ధరలు అమాంతం పడిపోవడంతో రైతులు తీవ్రంగా నష్టపోతున్నారు. ప్రస్తుతం మిర్చి సాగు పరిస్థితి "ఖర్చు బారెడు.. ఆదాయం మూరెడు" అన్నట్లుందని రైతులు నిరాశ చెందుతున్నారు.

ఏటా తగ్గుతున్న ధరలు

ఖమ్మం వ్యవసాయ మార్కెట్‌లో మిర్చి ధరలు గత రెండేళ్లుగా క్రమంగా తగ్గుతున్నాయి. 2023లో క్వింటాలు మిర్చి గరిష్ఠంగా రూ.25వేలు పలకగా, 2024లో సగటున క్వింటాలు రూ.20వేలు పలికింది. ఇక ఈ ఏడాది మిర్చి సీజన్ ప్రారంభంలో క్వింటాలు రూ.17,000 నుంచి రూ.18,000లు పలికినా ఆ తరువాత రోజు రోజుకూ ధర తగ్గుతూ వస్తుండటం రైతుల కంట కన్నీరు తెప్పిస్తోంది. మార్కెట్‌కు 2023 సీజన్‌లో సుమారు 50లక్షల బస్తాలు రాగా, గతేడాది సుమారు 40లక్షల బస్తాలు అమ్మకానికి వచ్చాయి. ఈ ఏడాది మిర్చి దిగుబడి కొంత పెరుగుతుందనే అంచనాలతో మార్కెట్ అధికారులు ఉండగా ఇప్పటివరకు సుమారు 8లక్షల బస్తాలే అమ్మకానికి వచ్చాయి. ఈ సీజన్ మొత్తం మీద సుమారు 50నుంచి 60లక్షల బస్తాలు వస్తాయని అంచనాలున్నాయి. అయితే మార్కెట్‌లో ప్రస్తుతం మిర్చి ధర పతనమవ్వడంతో వచ్చిన పంటను శీతల గిడ్డంగుల్లో నిల్వ చేస్తే ధర పెరుగుతుందో లేదోనన్న ఆందోళనలో రైతులు ఉన్నారు. దాంతో చేతికి అందిన పంటను వెంటనే మార్కెట్‌లో అమ్ముకోవడానికే మొగ్గు చూపుతున్నారు.

అంతర్జాతీయంగా తేజ మిర్చికి డిమాండ్ కరువు

తేజ రకం మిర్చికి ఈ ఏడాది అంతర్జాతీయంగా అంతగా డిమాండ్ లేదని వ్యాపారవర్గాలు చెబుతున్నాయి. మన తేజ మిర్చిని ఎక్కువగా కొనుగోలు చేసే చైనా సైతం వారి దేశంలో మిర్చి సాగును ప్రోత్సహించి ఈ ఏడు భారీగా పంటను సాగు చేయడంతో దిగుమతులను తగ్గించుకుంది. ప్రస్తుతం వారు తక్కువ ధరలకు మిర్చి దొరికితేనే కొనే పరిస్థితిలో ఉన్నారు. మూడేళ్ల క్రితం ఉన్నంత డిమాండ్‌కు వారు ప్రస్తుతం మిర్చి కొనుగోలు చేయట్లేదని (మిగతా 6వ పేజీలో)



మిర్చి బోర్డును ఏర్పాటు చేయాలి...

- నాఫెడ్ ద్వారా రూ. 25 వేల చొప్పున కొనుగోలు చేయాలి
- సీపీఐ రాష్ట్ర రైతు సంఘం అధ్యక్షుడు బి. హేమంతరావు

6



'నాఫెడ్' ద్వారా మిర్చిని కొనండి....

- క్వింటాలుకు రూ. 25 వేలు చెల్లించాలి
- సీపీఎం రైతు సంఘం రాష్ట్ర అధ్యక్షుడు పోతినేని

6



సౌకర్యాలు లేని ఖానాపురం సెంటర్

అంగన్‌వాడీ... అసౌకర్యాల బడి

- కేంద్రాల్లో నత్తనడకన మరుగుదొడ్ల నిర్మాణం
- 1,840 అంగన్‌వాడీ కేంద్రాలకు 1266 కేంద్రాల్లోనే టాయిలెట్లు
- ఉగ్గపట్టుకుంటున్న బాలింతలు, గర్భిణులు
- కరెంట్, తాగునీరు లేక ఇబ్బందుల్లో లబ్ధిదారులు
- వేసవిలో సెంటర్లలో ఉక్కపోత సమస్య
- రేకుల ఇళ్లలోని కేంద్రాలకు వెళ్లడానికి చిన్నారుల విముఖత

ఖమ్మం ఖానాపురంహవేలి, ఫిబ్రవరి 18(ఆంధ్రజ్యోతి): గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో వివిధ అనారోగ్య సమస్యలకు కారణమవుతున్న బహిరంగ మలవిసర్జనను రూపుమాపాలనే ఉద్దేశంతో ప్రభుత్వం ఎన్ఆర్ ఈజీఎస్(ఉపాధి హామీ)లో వ్యక్తిగత మరుగుదొడ్ల నిర్మాణం ప్రారంభించింది. దీనిలో భాగంగానే అంగన్‌వాడీ కేంద్రాల్లో మహిళలు, చిన్నారుల కోసం మూత్రశాలలను మంజూరు చేసింది. మొత్తం 1,840 అంగన్‌వాడీ కేంద్రాలకు గాను 1,266 కేంద్రాల్లో మూత్రశాలలు అందుబాటులో ఉన్నాయి. మిగతా 574 అంగన్‌వాడీ కేంద్రాల్లో మూత్రశాలలు లేవు. ఇందులో 239 అంగన్‌వాడీ కేంద్రాలకు ఈ నెలలో టెండర్లు పిలువనున్నట్లు సమాచారం.

ప్రభుత్వ భవనాల్లో ఉన్న అంగన్‌వాడీ కేంద్రాల్లో మూత్రశాలలు, విద్యుత్ సరఫరా లేకపోవడం వంటి సమస్యలు అధికంగా ఉన్నాయి. అంగన్‌వాడీ కేంద్రాలకు వస్తున్న చిన్నారులు, గర్భిణులు, బాలింతలకు కనీసం మూత్రశాలల సౌకర్యం కూడా ఉండటం లేదు. కేంద్రాల్లో మరుగుదొడ్లు లేక బాలింతలు, గర్భిణులు ఇళ్లకు వెళ్లాల్సి వస్తోంది. ఈ విషయాన్ని ఎవరికి చెప్పుకోలేక అవస్థలు పడుతున్నారు. చిన్నారులు మల, మూత్ర విసర్జన చేస్తే కేంద్ర బయటకు తీసుకు వచ్చి శుభ్రం చేస్తున్నారు.

నత్తనడకన నిర్మాణ పనులు

అంగన్ వాడీ కేంద్రాల్లో మరుగుదొడ్ల నిర్మాణం నత్తనడకన సాగుతోంది. కూసుమంచి మండలంలోని బోడ తండా కేంద్రంలో ఇంకా నిర్మాణం ప్రారంభించలేదు. పునాది పనులు దాటిన కేంద్రాలు 12ఉండగా, ఏడు కేంద్రాలలో బేస్‌మెంట్‌లను నిర్మించారు. 30అంగన్‌వాడీలలో కప్పు వరకు నిర్మాణాలు పూర్తయ్యాయి. మొత్తం 64 కేంద్రాలలో నిర్మాణాలు పూర్తిచేశారు. బోనకల్, చింతకాని, నేలకొండపల్లి, ఎర్రుపాలెం మండలాలలో మంజూరైన17 మరుగుదొడ్లను సకాలంలో పూర్తిచేశారు. వేంసూరు మండలంలో 12టాయిలెట్లు మంజూరు కాగా 9 నిర్మాణాలు వివిధ దశల్లో ఉన్నాయి. కేవలం మూడు మాత్రమే పూర్తయ్యాయి. సింగరేణి మండలంలో 16 మరుగుదొడ్ల నిర్మాణాలు ప్రారంభించగా ఏడు మాత్రమే పూర్తయ్యాయి. మధిర మండలంలో 10 టాయిలెట్లకుగాను సగం పూర్తయ్యాయి.

గొంతు తడుపుకొనేదెలా...?

జిల్లాలోని 1,840 అంగన్‌వాడీ కేంద్రాలలో తాగునీరు అందుబాటులో లేదు. దీంతో లబ్ధిదారులు ఇంటి నుంచే సీసాలలో తాగునీరు తెచ్చుకుంటున్నారు. అధికారులు మిషన్ భగీరథ వాటర్‌లైన్‌లు ఇవ్వకపోవటంతో అంగన్‌వాడీ కేంద్రాల్లో మధ్యాహ్న భోజనం వండటానికి ఇబ్బంది ఉంది.

వేసవిలో ఉక్కపోతతో ఇబ్బందులు

జిల్లాలో కనీసం 250 అంగన్‌వాడీ కేంద్రాల్లో కరెంట్ కనెక్షన్ లేదు. ఇందులో ప్రభుత్వ భవనాలే అధికం. వేవవి కాలంలో అధిక ఉష్ణోగ్రతల వేడికి కరెంట్ లేని అంగన్‌వాడీ కేంద్రాలలో హాజరు శాతం తక్కువగా ఉంటుంది. కారణం అధిక ఉక్కపోతలకు లబ్ధిదారులు అంగన్‌వాడీ కేంద్రాలకు రావాలంటేనే భయపడాల్సిన పరిస్థితి. కొన్ని కేంద్రాలు రేకుల ఇళ్లల్లో ఉండటంతో ఆ కేంద్రాల్లో చిన్నారులకు ఇబ్బందులు తప్పటం లేదు. ఇకనైనా మంజూరైన మూత్రశాలలను, కరెంట్ లేని కేంద్రాలకు కరెంట్ సౌకర్యాలు కల్పించాలని లబ్ధిదారులు కోరుతున్నారు.

భోజన సిబ్బంది బయట నుంచే నీరు తీసుకొస్తున్నారు. లబ్ధిదారులకు వసతుల కల్పనలో భాగంగా ప్రతి అంగన్‌వాడీ కేంద్రానికి తాగునీటి సౌకర్యాన్ని కల్పించాలని ప్రభుత్వం నిర్ణయించింది. తాగునీటి వసతికి ప్రభుత్వం నిధులివ్వనుండగా.. మరుగుదొడ్ల నిర్వహణ ఇతరత్రా కార్యక్రమాలకు అవసరమయ్యే వాడుక నీటికి సంబంధించిన ఏర్పాట్లు మాత్రం స్థానిక పాలకులు చూడాలని సూచించింది. మరుగుదొడ్లు, తాగునీటి వసతులను ఒకే కార్యాచరణ ప్రణాళికలో రూపొందించి ప్రభుత్వానికి సమర్పిస్తే విడుదల వారీగా కేంద్రం నిధులు విడుదల చేస్తుంది. కానీ ఆ నిధులు సకాలంలో రాక, వచ్చినా ఎక్కడ ఖర్చు చేస్తున్నారో తెలియని పరిస్థితి నెలకొంది.


రాష్ట్ర నాయకుల నుంచి జ్ఞాపికను అందుకుంటున్న కేతినేని హరీష్, పక్కన కూరపాటి వెంకటేశ్వర్లు తదితరులు

టీడీపీ సభ్యత్వాల నమోదులో దూసుకుపోయిన 'ఖమ్మం'

- అభినందించిన పొలిట్ బ్యూరో సభ్యుడు బక్కని నర్సింహులు

ఖమ్మం మామిళ్లగూడెం, ఫిబ్రవరి 18 (ఆంధ్రజ్యోతి): తెలుగుదేశం పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమంలో ఖమ్మం జిల్లా తెలంగాణ రాష్ట్రంలో ద్వితీయస్థానంలోనూ, ఖమ్మం జిల్లాలో ఖమ్మం నియోజకవర్గం ప్రథమస్థానంలో నిలిచింది. అయితే సభ్యత్వాల నమోదులో వ్యక్తిగతంగా కార్యకర్తలకు, జిల్లా నాయకులకు ఇచ్చిన ప్రత్యేక కోడ్ ద్వారా జిల్లా ప్రధాన కార్యదర్శి కేతినేని హరీష్ ఖమ్మం నియోజకవర్గం నుంచి అత్యధికంగా సభ్యత్వాలను చేర్పించారు. ఆయన కోడ్ ద్వారా 8,970 సభ్యత్వాలను చేర్పించగా ఆయన తెలంగాణ స్థాయిలో నియోజకవర్గాల్లో ఖమ్మం ద్వితీయ స్థానంలో ఉంది. ఖమ్మం జిల్లా స్థాయిలో ప్రథమ స్థానంలో నిలిచింది. ఈనేపథ్యంలో కేతినేని హరీష్‌ను ఎన్టీఆర్ భవనం హైదరాబాద్‌లో ప్రత్యేకంగా పొలిట్‌బ్యూరో సభ్యుడు బక్కని నర్సింహులు, అరవింద్ కుమార్ గౌడ్ హరీష్‌ను ఘనంగా సత్కరించి జ్ఞాపికను బహూకరించారు. పార్టీ జాతీయ అధ్యక్షుడు నారాచంద్రబాబు నాయకుడు, లోకేష్‌కుమార్ కూడా కేతినేని హరీష్‌ను అభినందించారు. సభ్యత్వాల నమోదుకు సహకరించిన జిల్లా నేతలకు, సహచర నాయకులు ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

క్రమశిక్షణతో నడిపితే పరిశ్రమల్లో లాభాలు

- భద్రాచలం ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి రాహుల్



ప్రసంగిస్తున్న పీవో రాహుల్

భద్రాచలం, ఫిబ్రవరి 18 (ఆంధ్రజ్యోతి): సూక్ష్మ, చిన్న తరహా పరిశ్రమలు నెలకొల్పుకొని జీవనోపాధి పొందుతున్న యూనిట్ సభ్యులు ఐకమత్యంతో కలిసి మెలిసి క్రమశిక్షణతో పరిశ్రమలు నడుపుకుంటే సంబంధిత యూనిట్లు లాభాల బాటలో నడవడమే కాకుండా, ఉపాధి పొంది పదిమందికి ఉపాధి కూడా కల్పించవచ్చని ఐటీడీఏ పీవో బి.రాహుల్ అన్నారు. మంగళవారం ఐటీడీఏ ప్రాంగణంలో వైటీసీలో సెంట్రల్ ఇనిస్టిట్యూట్ టూల్స్ డిజైన్ సంస్థ వారి ఆధ్వర్యంలో ఎంఎస్ఎంఈ యూనిట్ శిక్షణ శిబిరంలో ఆయన పాల్గొని మాట్లాడారు. గిరిజన యువత సౌలభ్యం కోసం ఎంఎస్ఎంఈ ద్వారా చిన్నతరహా పరిశ్రమలు సబ్సిడీ ద్వారా నెలకొల్పి వారి జీవనోపాధికి తోడ్పాటు అందిస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏపీవో జనరల్ డేవిడ్‌రాజు, సీఈఓటీడీ సంస్థ డైరెక్టర్ ఉదయ్‌కుమార్, శిక్షకుడు విజయ్‌కుమార్, జేడీఎం హరికృష్ణ, ఎంఎస్ఎంఈ యూనిట్ సభ్యులు పాల్గొన్నారు.

వసూళ్ల దందాపై కలెక్టర్, సీపీ ఆరా

ఫోర్జరీ సంతకంతో రిజిస్ట్రేషన్ చేసుకున్న వ్యక్తి అరెస్ట్..?

ఆంధ్రజ్యోతి కథనానికి స్పందన

ఖమ్మం రూరల్, ఫిబ్రవరి 18(ఆంధ్రజ్యోతి): ఖమ్మం రూరల్ సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయంలో జరుగుతున్న వసూళ్ల దందాకు సంబంధించి ఆంధ్రజ్యోతిలో ప్రచురితమైన కథనాలపై కలెక్టర్, సీపీ ఆరాతీసినట్లు తెలిసింది. వసూళ్ల దందాతో పాటు, ఫోర్జరీ సంతకాలతో రిజిస్ట్రేషన్ల విషయంపై విచారణ చేయాలని అధికారులను వారు ఆదేశించినట్లు తెలిసింది. మరోవైపు నిఘా వర్గాలు సైతం విచారణ చేపట్టాయి. వారు సబ్‌రిజిస్ట్రార్ పరిధిలోని రూరల్, ముదిగొండ, చింతకాని, కామేపల్లి, కారేపల్లి మండలాల్లో విచారణ చేపట్టినట్లు తెలిసింది.

ఖమ్మం రూరల్ సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయంలో అక్రమాలపై ఆంధ్రజ్యోతి వరుస కథనాలు ప్రచురించడం జరిగింది. ఈ కథనాల ద్వారా తన సంతకం ఫోర్జరీ జరిగిందని తెలుసుకున్న తెల్దారుపల్లి పూర్వ పంచాయతీ కార్యదర్శి రాధారాణి సోమవారం ఖమ్మం రూరల్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసింది. ఆమె ఫిర్యాదు మేరకు ఫోర్జరీ సంతకంతో ఇంటిని రిజిస్ట్రేషన్ చేసుకున్న వ్యక్తిని గుర్తించి మంగళవారం అరెస్టు చేసినట్లు సమాచారం. అతని నుండి సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయంలో ఎవరు రిజిస్ట్రేషన్ చేయించారు..? అనేదానిపై పోలీసులు విచారణ చేపట్టినట్లు తెలుస్తుంది. ఈ రిజిస్ట్రేషన్‌తో పాటు ఇంకా ఎన్ని ఫోర్జరీ సంతకాలతో రిజిస్ట్రేషన్లు జరిగాయి...? అనే అంశంపై పోలీసులు విచారణ చేపట్టినట్లు తెలిసింది. మరోవైపు ఇంటిలిజెన్స్, ఐబి అధికారులు దృష్టిసారించి విచారణ చేపట్టినట్లు సమాచారం.

వైభవంగా ముగిసిన లింగమంతుని జాతర


లింగమంతుని జాతరలో వరద పాశం

మణుగూరు టౌన్, ఫిబ్రవరి 18 (ఆంధ్రజ్యోతి): మణుగూరు మండలంలోని రేగులగండి లింగమంతుని జాతర మంగళవారం వైభవంగా ముగిసింది. దేవాలయాల చుట్టూ ప్రదక్షణలు నిర్వహించి పోతురాజు బోనాలను సమర్పించిన అనంతరం లింగమంతుని దేవాలమం ఎదుట చంద్ర పట్నం పేరుతో రంగురంగుల రంగవల్లికలను తీర్చిదిద్దారు. లింగమంతుడు, భవానీ మాతల విగ్రహాలను మంగళహారతులతో గర్భగుడి నుంచి చేతులమీదుగా చంద్ర పట్నం వద్దకు తీసుకువచ్చి కల్యాణం నిర్వహించారు. కల్యాణానికి పెద్దలుగా వ్యవహరించిన వారంతా శంకుతీర్థ ముద్రలను ధరించి పొడుపు గొర్రె కార్యక్రమంలో భాగంగా గొర్రెను వదిలి శూలాలలతో పొడవడం అభినయించారు. తర్వాత వరద పాశం కార్యక్రమాన్ని నిర్వహించారు. వీరనాయుడు పేరుతో ప్రత్యేకంగా బోనాలను సమర్పించారు. యాదవ పూజారులు జాగిలాల మాదిరిగా బోనాలను ఆరగించారు. భైరవుడి బోనం సమర్పించిన అనంతరం పొడుపు గొర్రెను బలి ఇవ్వడంతో జాతర కార్యక్రమం ముగిసింది. గత ఏడాది కంటే ఈ ఏడాది అధికసంఖ్యలో భక్తులు జాతరకు తరలివచ్చారని నిర్వహన కమిటీ పెద్దలు పేర్కొన్నారు.

జయహో... లక్ష్మీనరసింహా!

- ఖమ్మం నగరంలో కనులపండువగా స్తంభాద్రి గిరి ప్రదక్షిణ

ఖమ్మం ఖానాపురం హవేలి, ఫిబ్రవరి 18 (ఆంధ్రజ్యోతి): ఖమ్మం నగరంలో స్వయంభు దివ్యక్షేత్రంగా విరాజిల్లుతున్న స్తంభాద్రి లక్ష్మీనరసింహస్వామి (గుట్ట) గిరి ప్రదక్షిణ మంగళవారం సాయంత్రం కనులపండుగగా జరిగింది. ఆలయ అర్చక బృందం, దేవాదాయ శాఖ అధికారులు, భక్త బృందాల ఆధ్వర్యంలో సుమారు 3వేల మంది భక్తులు గిరి ప్రదక్షిణ పాల్గొన్నారు. ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామి వారిని ప్రత్యేక పల్లకిలో ఊరేరించారు. ఆలయ ప్రధాన అర్చకులు నరహరి నర్సింహాచార్యులు, రామకృష్ణాచార్యులు, శ్రీనివాసచార్యులు, ఆలయ కార్యనిర్వాహణ అధికారి కొత్తూరి జగన్‌మోహన్‌రావు, దేవాదాయ శాఖ అధికారులు, భక్తబృందాల ఆధ్వర్యంలో స్వామి వారి గిరి ప్రదక్షిణ సాగింది.

గిరి ప్రదక్షిణ నిర్వహించిన ప్రాంతాల్లో ట్రాఫిక్ సమస్యలు లేకుండా పోలీసులు ముందస్తు చర్యలు తీసుకున్నారు.

లోక కళ్యాణార్థం ప్రతీ నెల స్వామి వారి జన్మనక్షత్రం రోజున గిరి ప్రదక్షిణ నిర్వహిస్తున్నట్లు ఆలయ ఈవో, అర్చక బృందం తెలిపింది. ఈ గిరి ప్రదక్షణ సాయంత్రం 5 గంటల నుంచి రాత్రి 8 గంటల వరకు నిర్వహించారు. కొండ చుట్టూ జయకేతనాలతో స్వామి నామకీర్తనల నడుమ భక్తి భావంతో భక్తులు గిరి ప్రదక్షణలో పాల్గొన్నారు.

గిరి ప్రదక్షణ సుమారు రెండు కిలోమీటర్ల వరకు ఉండటంతో భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలుగకుండా తాగునీరు, మజ్జిగ ప్యాకెట్లు అందించారు. ఆలయం నుంచి గిరి ప్రదక్షణ ప్రాంభమై గుట్ట చుట్టూ తిరుగుతూ పాత కల్యాణ మండపం నుంచి గుట్ట పైకి గిరి ప్రదక్షిణ నిర్వహించారు. ప్రదక్షణ అనంతరం కొండపై ప్రత్యేక వేదికపై ఏర్పాటు చేసిన జ్యోతిని వెలిగించి భక్తులు దివ్యజ్యోతి దర్శనం చేసుకున్నారు. అనంతరం భక్తులకు తీర్థ ప్రసాదాలు అందించారు.

మిర్చి జోరు.. ధర బేజారు

(5వ పేజీ తరువాయి)

వ్యాపార నిపుణులు పేర్కొంటున్నారు. ఇక మన దేశంలో కర్ణాటకలో పండిన 'బ్యాడిగీ' రకం మిర్చి సైతం తేజా రకాన్ని పోలి ఉండటంతో పాటు తక్కువ ధరకు లభిస్తుండడంతో అంతర్జాతీయ వ్యాపారులు 'బ్యాడిగీ' రకం మిర్చిని కొనేందుకే ఆసక్తి చూపుతుండటంతో తేజారకం మిర్చికి డిమాండ్ పడిపోయిందని వ్యాపారులు చెబుతున్నారు.

భారీగా పెరిగిన పెట్టుబడి ఖర్చులు

ఈ ఏడాది మిర్చి సాగుకు పెట్టుబడి ఖర్చులు విపరీతంగా పెరిగాయి. విత్తనం మొదలు దుక్కి, ఎరువులు, కూలీల ఖర్చులు, మిర్చి కోత కూలీ ఖర్చులు, రవాణా చార్జీలు భారీగా పెరిగి ఎకరానికి సుమారు లక్షన్నర వరకు పెట్టుబడి పెట్టారు. వారానికి రెండు సార్లు పైమందు పిచికారీకి రూ.3 వేలు ఖర్చు అవుతుందని రైతులు చెబుతున్నారు. ఇక దిగుబడి ఎకరానికి సుమారు 14నుంచి 16 క్వింటాలు వస్తే ప్రస్తుతం ఉన్న ధరతో పోల్చుకుంటే పెట్టుబడులు కూడా వచ్చే పరిస్థితి లేదని వాపోతున్నారు.

గిట్టుబాటు లేక అప్పులు పెరుగుతున్నాయి

పుసులూరి బుచ్చయ్య, లచ్చడూడెం, చింతకాని మండలం



ఈ ఏడాది మిర్చి సాగుకు పెట్టిన పెట్టుబడి కూడా వచ్చే పరిస్థితి లేదు. మార్కెట్‌లో గిట్టుబాటు ధర లేక తవ్రంగా నష్టపోతున్నాం. నాణ్యత ఎలా ఉన్నా ప్రభుత్వం మార్కెట్ యార్డులలో గిట్టుబాటు ధరలకు కొనుగోలు చేయాలి. పెట్టుబడులకు తెచ్చిన అప్పులు విపరీతంగా పెరుగుతున్నాయి. క్వింటా మిర్చికి రూ.25 వేలు చెల్లించి రైతులను ఆదుకోవాలి.

'మట్టి'కరిచిన అక్రమార్కులు

(5వ పేజీ తరువాయి)

శ్మశాన వాటిక వరకు రైతులు నడిచే రోడ్డు పనులు చేపట్టాడు. దీనికి మట్టి తోలడం కోసం కొమరారం ఫారెస్ట్ రేంజర్ రెంటాల ఉదయ్‌కుమార్, మాణిక్యారం ఫారెస్ట్ బీట్‌ఆఫీసర్ నూనవత్ హరిలాల్‌ను సంప్రదించాడు. అయితే మట్టి తోలకానికి పర్మిషన్ ఇచ్చేందుకు వారు డబ్బులు డిమాండ్ చేశారు. దాంతో జగదీష్ మొదట రూ.20వేలు ఇచ్చి పని మొదలుపెట్టాడు. అయితే పని జరుగుతుండగా బీట్ ఆఫీసర్, ఇతర సిబ్బంది వచ్చి వారిని అడ్డుకొని పనివద్ద ఉన్న ఎక్స్‌కవేటర్‌ను రేంజర్ కార్యాలయానికి తరలించారు. తరువాత కాంట్రాక్టర్ మరో రూ.15వేలు బీట్ ఆఫీసర్‌కు ఇచ్చి ఎక్స్‌కవేటర్‌ను తీసుకెళ్లాడు. రోడ్డు పనులు కొనసాగాలంటే మరో రూ.50వేలు ఇవ్వాలని రేంజర్ ఉదయ్‌కుమార్ డిమాండ్ చేయడంతో చేసేదేమీ లేక కాంట్రాక్టర్ ఏసీబీని ఆశ్రయించాడు.

ఈ క్రమంలో ఏసీబీ అధికారులు కాంట్రాక్టర్ జగదీష్ ద్వారా రూ.30వేలు లంచం ఇచ్చేందుకు రేంజర్, బీట్ ఆఫీసర్‌కు సమాచారం అందించారు. మంగళవారం కొమరారం అటవీరేంజ్ కార్యాలయంలో రూ.30వేలను రేంజర్ ఉదయ్ కుమార్ సమక్షంలో బీట్ ఆఫీసర్ తీసుకుంటుండగా ఏసీబీ డీఎస్పీ రమేష్ ఆధ్వర్యంలో రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకున్నారు.

ఇద్దరినీ అదుపులోని తీసుకుని విచారిస్తున్నట్లు ఏసీబీ డీఎస్పీ రమేష్ తెలిపారు. ప్రభుత్వ అధికారులు ఎవరైనా లంచం అడిగితే వారి వివరాలను ఏసీబీ దృష్టికి తీసుకురావాలని డీఎస్పీ తెలిపారు. నేరుగా అవినీతి నిరోధకశాఖ టోల్ ఫ్రీ నెంబర్ 1064 లేదా 9154388981 నెంబర్‌కు ఫోన్ ద్వారా సంప్రదించాలని కోరారు. కాగా, అటవీరేంజ్ కార్యాలయంలోనే ఈ సంఘటన జరగడంతో కలకలం రేగింది.

బయ్యారం ఉక్కుఫ్యాక్టరీ నిర్మిస్తాం

(5వ పేజీ తరువాయి)

రేవంత్ 15 నెలలు గడిచినప్పటికీ పట్టించుకోలేదన్నారు. ఐదు డీఏలు పెండింగ్‌లో ఉన్నాయనీ, సీపీఎస్ పెన్షన్ వద్దు అనుకుంటే రాష్ట్రాలు ఆప్షన్ తీసుకోవచ్చని కేంద్రం చెబితే నాడు కేసీఆర్ తీసివేయలేదన్నారు. దానిపై రేవంత్‌రెడ్డి ఇప్పటివరకు పాలసీ ప్రకటించలేదన్నారు. గతంలో యూటీఎఫ్‌ను గెలిపిస్తే ఒరగబెట్టిందేమీ లేదన్నారు. 15 నెలలుగా రిటైర్‌మెంట్ అయిన వారికి బెనిఫిట్స్ రాని దౌర్భాగ్య పరిస్థితి రాష్ట్రంలో నెలకొందన్నారు.

బీఆర్ఎస్ పని అయిపోయిందనీ, కాంగ్రెస్ నిజస్వరూపం తెలిసిందన్న భావన ప్రజల్లో ఉందన్నారు. మోదీ అనువుగాని హామీలు ఇవ్వరనీ, హామీలు ఇస్తే వందశాతం దాన్ని నిరవేర్చి తీరుతారన్నారు. 2014కు ముందు జాతీయ రహదారులు, ఎయిర్‌పోర్టులు, రైల్వేలు ఉన్న పరిస్థితులు, నేటి పరిస్థితులు పోల్చుకుంటే నక్కకి నాగలోకానికి ఉన్నంత తేడా ఉందన్నారు.

కులగణన వద్దంటే ఆగేది కాదనీ, అది కాదంటే ఆగేది కాదనీ, రాష్ట్రాల పరంగా కులగణన జరగాలని ఈటల అన్నారు. ఒక్కో రాష్ట్రంలో ఒక్కో కులానికి ఒక్కోరకమైన రిజర్వేషన్ ఉందనీ, కేవలం వైశ్యులు, బ్రహ్మణులకు మాత్రమే దేశవ్యాప్తంగా ఒకే కులంగా ఉందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వానికి నిజాయతీ, చిత్తశుద్ధి ఉంటే కమిషన్ వేసి కులగణన చేయాలని ఆయన డిమాండ్ చేశారు. జనాభా పెరుగుతోందనేది సత్యమైనప్పుడు.. బీసీ జనాభా ఎలా తగ్గుతుందని ఆయన ప్రశ్నించారు. కాంగ్రెస్ హామీలు అమలు దేవుడెరుగుననీ, అధికారంలోకి వచ్చినప్పటి నుంచి డబ్బులు సంపాదనే లక్ష్యంగా .. అసైన్డ్ భూములు గుంజుకోవడం, హైడ్రా, మూసీ ప్రక్షాళన పేరుతో కూల్చివేతల మీద తప్ప హామీలపై దృష్టిపెట్టలేదన్నారు.

బీజేపీ తరపున ఆరు గ్యారంటీలు, 66 హామీల అమలుకోసం బరిగీసి కొట్లాడతామన్నారు.

బీజేపీకి ఎందుకు ఓటు వేయాలనే అంశంపై టీచర్లు టిబెట్ పెట్టాలని, బీజేపీ అభ్యర్థిని గెలిపించాలని ఆయన కోరారు. ఈ సమావేశంలో మాజీ ఎంపీ సీతారాం నాయక్, మాజీ ఎమ్మెల్యేలు సైదిరెడ్డి, సుభాష్‌రెడ్డి, ఖమ్మం జిల్లా అధ్యక్షుడు గల్లా సత్యనారాయణ, ఛాడ శ్రీనివాస్, శ్యామ్ రాథోడ్, పీఆర్‌టీయు నాయకులు చెన్నకేశవరెడ్డి, శీలం పాపారావు, పుల్లారావు, అల్లిక అంజయ్య, దొంగల సత్యనారాయణ, మంద సరస్వతి నాయకులు పాల్గొన్నారు.

కౌలు రైతు ఆత్మహత్య

(5వ పేజీ తరువాయి)

ప్రయత్నించిన ఫలితం లేదు.

రోజురోజుకు పొలం నెర్రలు బారి వడలిపోతుండటం, పెట్టిన పెట్టుబడి ఎక్కువ కావడంతో మనస్తాపం చెంది తనతో పాటు తీసుకెళ్లిన పురుగుల మందును కౌలు పొలం వద్ద సేవించాడు. భర్త కోసం పొలానికి వెళ్లిన భార్య అచేతన స్థితిలో ఉన్న భర్తను చూసి కుటుంబ సభ్యులకు సమాచారం ఇవ్వడంతో వారు 108కు సమాచారం ఇవ్వగా ఘటనా ప్రాంతానికి చేరుకున్న 108 సిబ్బంది అప్పటికే మృతి చెందినట్లు తెలిపారు. మృతునికి భార్య, ఇద్దరు ఆడ పిల్లలు. ఘటనపై మృతుని భార్య స్థానిక పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయగా మృతదేహాన్ని పోలీసులు ఖమ్మం ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు.

'నవమి' నాటికైనా మోక్షం లభించేనా ?

(5వ పేజీ తరువాయి)

భాగంగా ఈ పనులను చేపట్టనున్నట్లు ప్రభుత్వం ప్రకటించింది. రూ.60.20కోట్ల నిధులతో భూసేకరణ పరిహారం చెల్లింపుతో పాటు నిర్వాసితులకు ఆర్.అండ్.ఆర్. ప్రయోజనాలు, కాలనీలో మౌళిక సదుపాయాల కల్పన చేపడతామని ప్రకటించారు. కాగా ప్రస్తుత పరిస్థితుల్లో భూసేకరణ పనులు శ్రీరామనవమి అనంతరమే చేపట్టే అవకాశాలు ఉన్నట్లు తెలుస్తోంది.

సర్వే నివేదిక

ప్రభుత్వ ఆదేశాల మేరకు రెవెన్యూ అధికారులు గత ఏడాది డిసెంబరులో రామాలయ ప్రాంతంలో భూసేకరణ సర్వే నిర్వహించారు. ఈ సమయంలో నిర్వాసితులు ఆలయాభివృద్ధికి తమ ఇళ్లను ఇచ్చేందుకు అంగీకరించినట్లు అధికారవర్గాలు తెలిపాయి. దీంతో ఇందుకు సంబంధించిన నివేదికను రూపొందించి రెవెన్యూ అధికారులు భద్రాచలం ఆర్డీవోకు అందజేయగా దానిని కలెక్టరుకు పంపారు. ఈ క్రమంలో నిధులను విడుదల చేయాలని రాష్ట్ర ప్రభుత్వానికి కలెక్టరు కార్యాలయం నుంచి కూడా నివేదిక పంపారు. ఇదిలా ఉండగా నోటిఫికేషన్ ప్రక్రియలో భాగంగా ప్రస్తుతం ప్రాథమిక ప్రకటన సమయం కొనసాగుతోంది. ఈ సమయం మరో 20 రోజుల్లో ముగియనున్నట్లు అధికార వర్గాల ద్వారా తెలుస్తోంది.

భూ సేకరణ

భూ సేకరణకు రాష్ట్ర ప్రభుత్వం రూ.60.20 కోట్ల నిధులను మంజూరు చేసి జీవోను సైతం జారీ చేసింది. అయితే ఇందుకు సంబంధించిన నిధులు విడుదల కావాల్సి ఉన్నట్లు తెలుస్తోంది. ఈ నిధులు విడుదలైన వెంటనే నిర్వాసితులకు పరిహారం చెల్లించి భూసేకరణ ప్రక్రియను పూర్తి చేయనున్నారు. అలాగే ఆర్.అండ్.ఆర్ ప్యాకేజీలో భాగంగా ఆర్.అండ్.బి. కార్యాలయ స్థలంలో 2.34 ఎకరాల స్థలాన్ని నిర్వాసితుల కోసం సిద్ధం ఉంచినట్లు అధికార వర్గాలు పేర్కొంటున్నాయి.

మిర్చి బోర్డును ఏర్పాటు చేయాలి: హేమంతరావు

ఖమ్మం మార్కెట్, ఫిబ్రవరి 18(ఆంధ్రజ్యోతి): పడిపోతున్న మిర్చి ధరలను దృష్టిలో ఉంచుకొని తక్షణమే మిర్చి బోర్డును ఏర్పాటు చేయాలని సీపీఐ తెలంగాణా రాష్ట్ర రైతు సంఘం అధ్యక్షుడు బాగం హేమంతరావు డిమాండ్ చేశారు. మంగళవారం నగరంలోని వ్యవసాయ మార్కెట్‌లో ఆందోళన నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆరుగాలం కష్టించి అప్పులు చేసి పండించిన పంటకు గిట్టుబాటు ధరలు కల్పించకుండా రైతులను నట్టేట ముంచుతున్నారని ఆరోపించారు. ఈ ఏడాది మిర్చి సాగుకు పెట్టుబడి ఖర్చులు గణనీయంగా పెరిగాయని, అదే విధంగా దిగుబడులు తగ్గాయని, మార్కెట్లో పంట అమ్ముదామంటే ధరలు పడి పోయాయని దీంతో రైతులు తీవ్రంగా నష్టపోతున్నారని వాపోయారు. నాఫెడ్ ద్వారా క్వింటాలకు రూ. 25 వేల చొప్పున కొనుగోలు చేసి రైతులను ఆదుకోవాలని అన్నారు. ఈ సందర్భంగా మార్కెట్‌లో కొద్ది సేపు ఆందోళన నిర్వహించారు. గేటు వద్ద బైటాయించి నినాదాలు చేశారు. మార్కెట్ ఛైర్మన్ యరగర్ల హన్మంతరావుతో మాట్లాడి మిర్చి ధర తగ్గింపు పై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సీపీఐ జిల్లా కార్యదర్శి దండి సురేష్, నాయకులు మౌలానా, యర్రా బాబు, జానీమియా, దొండపాటి రమేష్, కొండపర్తి గోవిందరావు, పోటు కళావతి, మిడికంటి వెంకటరెడ్డి, తాటి వెంకటేశ్వర్లు తదితరులు ఉన్నారు.

'నాఫెడ్' ద్వారా మిర్చిని కొనండి: పోతినేని

ఖమ్మం మార్కెట్, ఫిబ్రవరి 18(ఆంధ్రజ్యోతి): నాఫెడ్ ద్వారా క్వింటాలు మిర్చికి రూ. 25 వేలకు కొనుగోలు చేయాలని సీపీఎం రైతు సంఘం రాష్ట్ర అధ్యక్షుడు పోతినేని సుదర్శన్‌రావు, సీపీఎం జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. నగరంలోని వ్యవసాయ మార్కెట్‌లో మంగళవారం సీపీఎం, ఏఐకేఎస్, తెలంగాణా రైతు సంఘం ఆధ్వర్యంలో మహా ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మిర్చి పంటకు గిట్టుబాటు ధరలు కల్పించకుండా రైతులను తీవ్రంగా నష్ట పరుస్తున్నారని ఆరోపించారు. ధరల స్థిరీకరణకు ఖమ్మంలో మిర్చి బోర్డును ఏర్పాటు చేయాలని పురుగుమందులు, ఎరువులపై జీఎస్టీ రద్దు చేయాలని పేర్కోన్నారు. మిర్చిని క్వింటాలకు రూ. 25 వేలకు తగ్గకుండా కొనుగోలు చేసి రైతులను ఆదుకోవాలని అన్నారు. మిర్చి పంటను వ్యాపార పంటగా కాకుండా ఆహార పంటగా గుర్తించాలని కోరారు. ఈ సందర్భంగా మార్కెట్‌లో కొద్ది సేపు ఆందోళన నిర్వహించారు. కార్యక్రమంలో నాయకులు యర్రా శ్రీకాంత్, మాదినేని రమేష్, బొంతు రాంబాబు, భూక్యా వీరభద్రం, వై. విక్రమ్, యర్రా శ్రీనివాసరావు, కార్పొరేటర్ యల్లంపల్లి వెంకట్రావు, తాతా బాస్కర్‌రావు, కొక్కెర పుల్లయ్య తదితరులు ఉన్నారు.

బెట్టింగ్‌లతో అప్పులపాలై..

(5వ పేజీ తరువాయి)

అజీజ్‌ను తీవ్ర ఒత్తిళ్లకు గురిచేస్తున్న నేపథ్యంలో ఇల్లు అమ్మి అప్పులు తీర్చాలని అజీజ్ తన తండ్రిని కోరాడు. అయితే ఎవరి వద్ద ఎంతెంత అప్పు చేశావో తెలుపాలని తండ్రి కోరినా అజీజ్ ఆ వివరాలు వెల్లడించలేదు. దీంతో ఇల్లు అమ్మడానికి తండ్రి కొంత సమయం కోరాడు. ఈ క్రమంలోనే అప్పులిచ్చిన వారి నుంచి ఒత్తిడి పెరగడంతో మానసిక వేదనతో అజీజ్ సోమవారం అర్ధరాత్రి సమయంలో ఇంటిలో ఫ్యాన్‌కు ఉరేసుకుని ఆత్మహత్యకు పాల్పడ్డాడు.

అంతకుముందు తాను అప్పుల బాధతో చనిపోతున్నానంటూ ఓ సెల్ఫీ వీడియోను రికార్డు చేసి కుటుంబసభ్యులకు వాట్సాప్‌లో పంపాడు. మంగళవారం ఉదయం ఆ వీడియో చూసిన కుటుంబసభ్యులు వైఎస్ఆర్ నగర్‌లోని ఇంటి వద్దకు వెళ్లి చూడగా అజీజ్ ఫ్యాన్‌కు ఉరేసుకుని మృతి చెంది ఉన్నాడు. దీంతో కుటుంబసభ్యులు ఖనాపురం హవేలి పోలీసులకు సమాచారం అందించడంతో వారు సంఘటన స్థలం వద్దకు చేరుకుని వివరాలు సేకరించారు. మృతుడి కుటుంబసభ్యుల పిర్యాదు మేరకు కేసు నమోదు చేశారు.

22, 23న కోల్ ఇండియా అథ్లెటిక్స్ పోటీలు

- కొత్తగూడెంలో నిర్వహణ
- జీఎం(పర్సనల్) కవితా నాయుడు



మాట్లాడుతున్న కవితా నాయుడు

రుద్రంపూర్, ఫిబ్రవరి18(ఆంధ్రజ్యోతి): కోల్ ఇండియా స్థాయి అథ్లెటిక్స్ పోటీను ఈ నెల 22, 23 తేదీల్లో కొత్తగూడెంలో నిర్వహిస్తునట్లు జీఎం(పర్సనల్) వేల్ఫేర్ ఐఆర్అండ్‌పీఎం కవితానాయుడు తెలిపారు. మంగళవారం సింగరేణి ప్రధాన కార్యాలయంలోని ఈ వివరాలను వెల్లడించారు. 2024-25 ఆర్థిక సంవత్సరానికి కోల్ ఇండియాస్థాయి అథ్లెటిక్స్ (మహిళల,పురుషుల) పోటీలను సింగరేణి కార్పొరేట్ ఏరియా నిర్వహిస్తుందని తెలిపారు. ఈ పోటీలకు రిఫరీలుగా రాష్ట్రఅథెటిక్స్అసోసియేషన్‌కు చెందిన 26మంది సభ్యులను నియమించినట్లు తెలిపారు. ప్రారంభ వేడుకలకు ముఖ్య అతిథిగా సంస్థ డైరెక్టర్ (ఈఅండ్ఎం) బి.సత్యనారయణరావు, ముగింపు వేడుకలకు సింగరేణి సంస్థ చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ ఎం.బలరాం హాజరువుతారని చెప్పారు. ధన్‌బాద్‌కు చెందిన భారత్ కుకింగ్ కోల్‌లిమిటెడ్, కలకత్తాకు చెందిన కోల్‌ఇండియా లిమిటెడ్, రాంచీకి చెందిన సెంట్రల్ కోల్‌ఫీల్డ్స్ లిమిటెడ్, సెంట్రల్ మెయిన్ ప్లానింగ్ అండ్ డిసైన్ ఇన్‌స్టిట్యూట్ లిమిటెడ్,సాన్‌క్టోరియాకు చెందిన ఈస్టరన్ కోల్డ్‌ఫీల్డ్స్ లిమిటెడ్,సింగ్రాయిల్‌కు చెందిన నార్తర్న్ కోల్డ్‌ఫీల్డ్స్ లిమిటెడ్, బిలాస్పూర్‌కు చెందిన సౌత్‌ఈస్టర్న్ కోల్డ్ ఫీల్డ్స్‌లిమిటెడ్,సంబల్పూర్‌కు చెందిన మహానది కోల్డ్‌ఫీల్డ్స్ లిమిటెడ్, నాగపూర్‌కు చెందిన వెస్టర్న్ కోల్డ్‌లిమిటెడ్,కొత్తగూడేనికి చెందిన సింగరేణి కాలరీస్ కంపెనిలిమిటెడ్ జట్లు పాల్గొంటాయని తెలిపారు. ఈసమావేశంలో డీజీఎంలు ఐఆర్ వింగ్ కె.అజయ్‌కుమార్, జి.రాజేంద్రప్రసాద్, డివైపిఎం బి.సుశీల్‌కుమార్, కమ్యూనికేసన్ అధికారి టి.శ్రీనివాసరావు, వెల్ఫేర్ పిఏ కె.వరప్రసాదరావు, స్పోర్ట్స్ సూపర్‌వైజర్ ఎంసి.పోస్నెట్ తదితరులు పాల్గొన్నారు.

అక్రమ నిర్మాణాలపై కేఎంసీ కొరడా

- ఒకేరోజు మూడు భవనాల అదనపు నిర్మాణాల కూల్చివేత
- కమర్షియల్‌పై కన్నెత్తి చూడకపోవటంపై విమర్శలు



అక్రమ కట్టడాలను కూల్చి వేస్తున్న అధికారులు

ఖమ్మంసంక్షేమవిభాగం, ఫిబ్రవరి18 (ఆంధ్రజ్యోతి): భవనాల అక్రమ అదనపు నిర్మాణాలపై ఖమ్మం నగర పాలక సంస్థ, పట్టణ ప్రణాళిక విభాగం అధికారులు దృష్టి సారించారు. డిసెంబరులో ఓ అక్రమ కట్టడం కూల్చివేత సందర్భంగా ఓ రౌడీషీటర్ కేఎంసీకి చెందిన జేసీబీని ధ్వంసం చేసి డ్రైవర్‌పై దాడి చేశారు. ఈసంఘటన తర్వాత పట్టణ ప్రణాళిక విభాగం అధికారులు కొంతమేర వెనకడుగు వేశారు. తర్వాత దాడి చేసిన నిందితులపై పోలీసు కేసులు నమోదు చేసి జైలుకు పంపటంతో తిరిగి అక్రమ నిర్మాణాలపై కేఎంసీ అధికారులు కొరడ ఝులిపించారు. ఇటీవల కాలంలో ప్రజావాణికి ఫిర్యాదులు అందిన ఐదు భవనాలను మంగళవారం పట్టణ ప్రణాళిక అధికారి వసుంధర, టీసీపీలు పరిశీలించారు. రాపర్తినగర్ బైపాస్‌రోడ్డులోని అదనపు ఫ్లోర్‌ను పడగొట్టారు. బుర్హన్‌పురంలో అదనపు అంతస్తుల గోడను కూల్చి వేశారు. ఇందిరానగర్‌లో అనుమతి లేకుండా నిర్మాణం చేస్తున్న అదనపు ఫ్లోర్ సెంట్రింగ్‌ను తొలగించారు. మరో రెండు భవనాలకు నిభందనల మేరకు నోటీసులు జారీ చేశారు.

ఫిర్యాదు చేస్తేనే ప్రతిస్పందన

ఖమ్మం నగరం వేగంగా విస్తరణ జరుగుతుంది. దీంతో నగరానికి నలవైపులా కొత్త కమర్షియల్ నిర్మాణాలు జరుగుతున్నాయి. ప్రధాన రహదారుల వెంట బడాషాపింగ్ మాల్స్ నుంచి మోటారు షోరూంలు, వైన్స్, బార్లు, రెస్టారెంట్లు, వస్త్రదుకాణాల నిర్మాణాలు జరుగుతున్నాయి. ఈ క్రమంలో కమర్షియల్ వ్యాపారులు ప్రధాన రహదారుల డ్రైనేజీలను కలుపుకొని భవన నిర్మాణాలు చేస్తున్నారు. ఫుట్‌పాత్‌లపైనే వాహన పార్కింగ్‌లో జరుగుతున్నాయి. కానీ పట్టణ ప్రణాళిక అధికారులు కమర్షియల్ వ్యాపారుల అక్రమ కట్టణాల వైపు కన్నెత్తి చూడటం లేదని విమర్శలు వెలువడుతున్నాయి. ప్రజావాణిలో ప్రజలు చేసే ఫిర్యాదుల పైనే స్పందిస్తున్నారని ఆరోపణలు ఉన్నాయి.

వివాహేతర సంబంధం.. ఇద్దరికి దేహశుద్ధి

అశ్వారావుపేటరూరల్, ఫిబ్రవరి18 (ఆంధ్రజ్యోతి): వివాహేతర సంబంధం పెట్టుకున్న ఇద్దరిని గ్రామస్థులు చెట్టుకు కట్టేసి దేహశుద్ధి చేశారు. మండలంలోని గాండ్లగూడెం గ్రామానికి చెందిన ఓ వ్యక్తి ఖమ్మంపాడు గ్రామానికి చెందిన ఓ వివాహితతో వివాహేతర సంబంధం పెట్టుకున్నాడు. ఇదే తరుణంలో మంగళవారం సాయంత్రం సదరు వ్యక్తి ఖమ్మంపాడులోని మహిళ వద్దకు రాగా కుటుంబ సభ్యులు ఇద్దరిని పట్టుకుని చెట్టుకు కట్టేసి దాడి చేశారు. దీనిపై గ్రామస్థులు 100కు డయల్ చేయగా, పోలీసులు వచ్చి వివరాలు సేకరించారు.

అంజన్నకు అభిషేకం

భద్రాచలం,ఫిబ్రవరి18(ఆంధ్రజ్యోతి): భద్రాచలంలోని శ్రీసీతారామచంద్ర స్వామి వారి ఆలయ ఆవరణలోని దాసాంజనేయస్వామి ఆలయంలో స్వామి వారికి ప్రత్యేక అభిషేకం నిర్వహించారు. నిత్యకల్యాణ మండపంలో స్వామి వారికి నిత్యకల్యాణం జరిగింది.

ఖమ్మం సెంట్రల్ డ్రగ్‌స్టోర్స్ తనిఖీ


తనిఖీ చేస్తున్న అడిషనల్ డైరెక్టర్

ఖమ్మంమామిళ్లగూడెం, ఫిబ్రవరి18 (ఆంధ్రజ్యోతి): జిల్లా సెంట్రల్ డ్రగ్ స్టోర్‌ను అడిషనల్ డైరెక్టర్ అడ్మిన్,స్టేట్ టాస్క్ ఫోర్స్ సభ్యురాలు శశశ్రీ మంగళవారం తనిఖీ చేశారు. జిల్లా జనరల్ ఆస్పత్రి వెనుక ఉన్న సెంట్రల్ డ్రగ్ స్టోర్‌లో తనిఖీలు నిర్వహించి అక్కడ వసతులు, మందుల నిల్వ తీరును పరిశీలించారు.మందులను మండల కేంద్రాలలో పీహెచ్‌సీలకు పంపిణీ పరిస్థితిని అడిగితెలుసుకున్నారు. గోదాములో ఏమైనా ఎలుకలు ఉన్నాయా అనే విషయాలను పరిశీలించారు. ఆ తర్వాత రిజిస్టర్లు, ఆన్‌లైన్‌లో నమోదు చేస్తున్న తీరును పరిశీలించారు. ఆమె వెంట జిల్లా వైద్యారోగ్యశాఖ అధికారి డాక్టర్ బి కళావతిబాయి, డిప్యూటీ డీఎంహెచ్‌వో డాక్టర్ సైదులు, డీఐవో డాక్టర్ చందూనాయక్ తదితరులున్నారు.

ఇసుక సీజ్

అశ్వాపురం, ఫిబ్రవరి 18(ఆంధ్రజ్యోతి): మండల పరిధిలోని అమ్మగారిపల్లి రెవెన్యూకు సంబంధించి కుమ్మరిగూడెం గ్రామంలో నిల్వ ఉంచిన సుమారు వెయ్యి క్యూబిక్ మీటర్ల ఇసుక డంప్‌ను మంగళవారం అశ్వాపురం తహసీల్దార్ స్వర్ణ సీజ్ చేశారు. కుమ్మరిగూడెం గ్రామానికి చెందిన శ్రీవెంకటేశ్వర ఇసుక క్వారీకి సంబంధించి ప్రభుత్వం కేటాయించిన క్యూబిక్‌మీటర్ల ఇసుక తోలకాలలో సొసైటీ గడువు ముగియడంతో మిగిలి ఉన్న వెయ్యి క్యూబిక్‌మీటర్ల ఇసుకను సీజ్ చేసినట్లు తహసీల్దార్ తెలిపారు.

ఎక్స్‌కవేటర్, ట్రాక్టర్...

జూలూరుపాడు, ఫిబ్రవరి 18(ఆంధ్రజ్యోతి): మండలంలోని కరివారిగూడెం గ్రామంలో గల పెద్దవాగు నుంచి అక్రమంగా ఇసుకను తరలిస్తున్న ఎక్స్‌కవేటర్, ట్రాక్టర్‌ను పోలీసులు పట్టుకుని సీజ్ చేసి ఐదుగురిపై కేసు నమోదు చేశారు. ఎస్ఐ బాదావత్ రవి తెలిపిన వివరాల ప్రకారం.. మండలంలోని కొమ్ముగూడెం గ్రామానికి చెందిన భూక్యా సత్రం అనే వ్యక్తి ఎలాంటి ప్రభుత్వ అనుమతులు లేకుండా కరివారిగూడెంలోని పెద్దవాగు నుంచి ఇసుకను అక్రమంగా రవాణా చేస్తూ విక్రయిస్తున్నాడు. నమ్మదగిన సమాచారం మేరకు మంగళవారం తెల్లవారుజామున కరివారిగూడెం గ్రామంలోని పెద్దవాగు సమీపంలో ఇసుకతో వెళతున్న ట్రాక్టర్‌ను, వాగులో ఉన్న ఎక్స్‌కవేటర్‌ను పట్టుకుని సీజ్ చేశామన్నారు. కొమ్ముగూడేని చెందిన ట్రాక్టర్ యజమాని భూక్యా కిషన్, డ్రైవర్ భూక్యా జశ్వంత్, భూక్యా సత్రం, సుజాతనగర్‌కు చెం దిన ఎక్స్‌కవేటర్, యజమాని రమేష్, రాచబండ్లకోయగూడెం గ్రామానికి చెందిన ఎక్స్‌కవేటర్ డ్రైవర్ పద్మం హరి ఐదుగురిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

రెండు ఇసుక ట్రాక్టర్ల పట్టివేత

అశ్వారావుపేట రూరల్, ఫిబ్రవరి18(ఆంధ్రజ్యోతి): మండలంలోని అనంతారం వాగు నుంచి రెండు ట్రాక్టర్లలో అశ్వారావుపేటకు అక్రమంగా ఇసుకను తరలిస్తున్నారు. ఇసుకను తరలిస్తున్న రెండు ట్రాక్టర్లను ఎస్‌బీ అధికారులు అశ్వారావుపేట శివారులో పట్టుకుని పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. పట్టుబడిన రెండు ట్రాక్టర్లను సీజ్‌చేసి వాహన డ్రైవర్లు అరవింద్, రాముపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ యయాతిరాజు తెలిపారు.

తాగునీటి సరఫరాలో ఇబ్బందులు రావొద్దు

- డిమాండ్‌కు అనుగుణంగా విద్యుత్ సరఫరా చేయాలి
- కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించిన సీఎస్



ఖమ్మంకలెక్టరేట్,ఫిబ్రవరి18(ఆంధ్రజ్యోతి): వేసవిలో తాగునీటి సర పరాకు ఇబ్బందులు రావొద్దని, డిమాండ్‌కు అనుగుణంగా నిరంతర విద్యుత్ సరఫరా చేయాలి అని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమార్ ఆదేశించారు. మంగళవారం ఆమె కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా తాగు, సాగునీటి, విద్యుత్ సరఫరా, రైతు భరోసా, రేషన్ కార్డు దరఖాస్తుల ధృవీకరణ, తదితర అంశాలపై సమీక్షించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో కలెక్టర్ ముజమ్మిల్‌ఖాన్, అదనపు కలెక్టర్లు శ్రీజ, పి.శ్రీనివాస్‌రెడ్డి, వివిధ శాఖల ఉన్నతాధికారులతో కలిసి కలెక్టర్ క్యాంప్ కార్యాలయం నుంచి పాల్గొన్నారు. సీఎస్ శాంతికుమారి మాట్లాడుతూ గత సంవత్సరం మార్చిలో వచ్చిన అత్యధిక విద్యుత్ డిమాండ్ ప్రస్తుతం ఫిబ్రవరిలోనే వస్తుందన్నారు. ఎంత డిమాండ్ వచ్చినా సరఫరా చేసే విధంగా ఏర్పాట్లు చేయాలన్నారు.వ్యవసాయం, గృహాలు, పరిశ్రమలకు నిరంతరాయ విద్యుత్ సరఫరా కొనసాగాలని, ఎటువంటి లోటు రావడానికి వీలులేదన్నారు. మిషన్ భగీరథ, పట్టణాలలో అమృత్ క్రింద చేపట్టిన తాగునీటి పథకాలకు, ఆసుపత్రులకు, వ్యవసాయ ఫీడర్లకు నిరంతరాయ సరఫరా ఉండే విధంగా చూడాలన్నారు. సాగునీటి సరఫరాలో చివరి ఆయకట్టు వరకు అందేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఎస్సారెస్పీ సాగునీరు అందే జిల్లాలలో కలెక్టర్లు ప్రత్యేక శ్రద్ధ వహించి రాబోయే మూడు వారాల పాటు అప్రమత్తంగా ఉంటూ సాగునీటిని అందించి పంటలు కాపాడేందుకు కృషి చేయాలని అన్నారు. మిషన్ భగీరథ ద్వారా రాబోయే వేసవి కాలంలో తాగునీటి ఇబ్బందులు ఎట్టిపరిస్థితుల్లో రావద్దని అన్నారు. వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్న కలెక్టర్ ముజమ్మిల్‌ఖాన్ మాట్లాడుతూ ఖమ్మం జిల్లాలో ఆవాసాలకు మిషన్ భగీరథ ద్వారా తాగునీటి సరఫరాకు ఎటువంటి ఇబ్బందులు లేవని తెలిపారు. ఖమ్మం నగరంలో వరదల కారణంగా దెబ్బతిన్న పనులను సైతం పూర్తి చేసామని అన్నారు. జిల్లాలో ప్రతి బుధవారం జిల్లా అధికారులచే ప్రభుత్వ పాఠశాలలను, గురుకులాలను తనిఖీ చేస్తున్నట్లు తద్వారా ఆహార నాణ్యత మెరుగైంద న్నారు. మధ్యాహ్న భోజనంలో పిల్లలకు అందించే బియ్యం, కూరగాయలు నాణ్యత రెగ్యులర్‌గా పర్యవేక్షించడం ద్వారా విద్యార్థులకు మంచి భోజనం అందిష్తున్నామన్నారు.

ఖమ్మం జిల్లాకు ప్రశంస

ఖమ్మం జిల్లాలో అమలు చేస్తున్న ప్రతీ బుధవారం ప్రభుత్వ పాఠశాలలు, హాస్టల్స్‌లో భోజన నాణ్యత తనిఖీ, పాఠశాలల్లో కిచెన్ గార్డెన్స్ ఏర్పాటు, వాటర్ ఫిల్టర్‌ల ఏర్పాటుపై ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ప్రశంసించారు.

ఆర్చరీలో లోహితశ్రీకి కాంస్యం



దమ్మపేట,ఫిబ్రవరి 18 (ఆంధ్రజ్యోతి): భద్రాద్రి జిల్లా దమ్మపేట మండలం పట్వారీగూడెం గ్రామానికి చెందిన కనకం లోహితశ్రీ ఆర్చరీ అండర్ -17 పోటీల్లో కాంస్య పతకం సాధించింది. బెంగళూరులోని కంఠీర్వా స్టేడియంలో ఇటీవల జరిగిన ఖేలో ఇండియా ఎన్టీపీసీ సౌత్‌జోన్ ఆర్చరీ ఓపెన్ టోర్నమెంట్‌లో తెలంగాణా ప్రభుత్వం తరుపున ఆమె పాల్గొన్నారు. రికర్వ్ విభాగంలో ఈ పతకాన్ని గెలుచుకుంది. ఈవిద్యార్థిని హైదరాబాద్ హకీంపేట ప్రభుత్వ క్రీడాపాఠశాలలో 9వతరగతి చదువుతోంది. సీఎంకప్ పోటీల్లో కొత్తగూడెం జిల్లా నుంచి పాల్గొని గోల్డ్‌మెడల్ సాధించింది.

అశ్వారావుపేటకు చేరిన శివాజీసేన యాత్ర


అశ్వారావుపేటలో శివాజీ సేన బైక్ ర్యాలీ

అశ్వారావుపేట, ఫిబ్రవరి 18(ఆంధ్రజ్యోతి): మహారాష్ట్ర నుంచి బయలుదేరిన శివాజీసేన ద్విచక్రవాహన యాత్ర మంగళవారం అశ్వారావుపేటకు చేరింది. చత్రపతి శివాజీ జయంతి సందర్భంగా మహారాష్ట్రలో ప్రారంభమైన ఈ యాత్ర విశాఖపట్నంలో ముగుస్తుంది. యాత్ర అశ్వారావుపేట చేరిన సందర్భంగా హిందూ సంఘాల ఆధ్వర్యంలో వంద బైక్‌లతో ర్యాలీగా పట్టణంలోకి ఆహ్వానించారు. కాషాయం కండువాలు కప్పుకొని, శివాజీ మహారాజ్‌కి జైఅంటూ నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో అశ్వారావుపేట మండల బీజేపీ అధ్యక్షుడు బండారు చంద్రశేఖర్, ఆర్ఎస్ఎస్ ప్రముఖులు చవ్వా రమేష్, గొట్టపు అప్పారావు, జల్లిపల్లి అరవింద్, యశోధ కళ్యాణ్, శ్రవణ్, కాకి రాము, తాళం మణికంఠ, చైతన్య,అక్షయ్, నరేష్ పాల్గొన్నారు.

తోడేస్తున్నారు..


- కాసుల పంటగా మారిన ఎర్ర మట్టి బంగారం
- అభివృద్ధి మాటున దర్జాగా సాగుతున్న మట్టి దందా


మట్టిని యంత్రాలతో తోడేస్తున్న దృశ్యం

బోనకల్, ఫిబ్రవరి 18(ఆంధ్రజ్యోతి): మండలంలోని లక్ష్మీపురం రెవెన్యూ పరిధిలో గల పట్టా భూముల్లో గత కొన్ని నెలలుగా విచ్చలవిడిగా అభివృద్ధి పేరుతో మట్టి తోలకాలు జరుపుతున్నారు.

అక్రమార్కులకు దండిగా మారిన తవ్వకాలు..

ఒక క్యూబిక్ మీటరు మట్టి తరలిస్తే ప్రభుత్వానికి రూ. 20 చెల్లించాలి. ట్రాక్టర్‌కు రెండు క్యూబిక్ మీటర్లు అంటే రూ.40 కట్టాలి. టిప్పర్లతో తోలకాలు జరిపితే 12 క్యూబిక్ మీటర్ల మట్టికి గానూ రూ.240 చెల్లించాల్సి ఉంటుంది. లక్ష్మీపురం రెవెన్యూ పరిధిలో ఎర్ర మట్టి గుట్టలకు మంచి డిమాండ్ ఉంది. పంటలు వేసి సాగు చేస్తే వచ్చే ఆదాయం అంతంతమాత్రమే. బహిరంగ మార్కెట్లో మట్టికి మంచి గిరాకి ఉండటంతో అక్కడ భూముల పైనే అందరూ దృష్టి సారించారు. దీనికి తోడు మూడవ రైల్వే లైన్ పనులు, గ్రీన్ ఫీల్డ్ హైవే పనులు జరుగుతుండ డంతో పాటు పలు అభివృద్ధి పనుల పేరుతో కొంత మేరకు అనుమతులు తీసుకొని మట్టిని తెగ తోడేస్తున్నారు. రోజువారీ దాదాపు 100 నుంచి 200 ట్రిప్పుల మట్టిని టిప్పర్లతో తోలకాలు జరుపుతున్నట్లు ప్రజలు అంచనాలు వేస్తున్నారు. రోజువారీ దాదాపు రూ. 48వేల చొప్పున నెలకు రూ. 14.40 లక్షల రూపాయాల చొప్పున ప్రభుత్వానికి చెల్లించాల్సి ఉంటుంది. కాని పేరుకు అనుమతులు ఉన్నాయని చెబుతున్నా, నిబంధనల మేరకు తవ్వకాల పై మైనింగ్‌శాఖ అధికారులు తనిఖీలు చేయడం లేదన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. దింతో ప్రభుత్వ ఆదాయానికి బారీగా గండి పడుతుందన్న భావన ప్రజల్లో ఉంది.


తోలకాల వలన మక్క పైరుపై పడిన దుమ్ము

గత కొంత కాలంగా యథేచ్ఛగా ఎర్ర మట్టి గుట్టల నుంచి అక్రమంగా మట్టి తోలకాలు జరుగుతున్నాయని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నా రు. మట్టి తవ్వకాల పక్కనే సాగర్ కెనాల్ ఉంది. కాలు వ కట్ట పైనే హెవీ లోడ్‌తో మట్టి టిప్పర్ల తోలకాలు జరుగుతుండటంతో కాల్వ కట్ట కుంగుబాటు, కోతకు గురైంది. కాలువ కట్ట పైన ఉన్న కల్వర్టుకు కూడా పగుళ్లు రావడంతో ఎప్పుడు కూలిపోతుందో తెలియడం లేదని, పైర్ల పై దుమ్ము పడటం వలన దిగుబడి తగ్గే అవకాశం ఉందని రైతులు వాపోతున్నారు.

మండలంలోని లక్ష్మీపురం, చిరునోముల రెవెన్యూ పరిధిలోనే ఎర్ర మట్టి గుట్టలు ఉన్నాయి. ఇక్కడ మట్టికి మంచి డిమాండ్ ఉంది. కాని కొందరు తక్కువ ధరకు భూములను కొనుగోలు చేసి అందులో నుంచి మట్టి తోలకాలు జరిపిస్తున్నారు. ప్రస్తుతం లక్ష్మీపురం రెవెన్యూ పరిధిలో మాత్రమే మట్టి తోలకాలు జోరుగా సాగుతున్నాయి. అధికారులు తనిఖీలకు వెళ్లిన క్రమంలో పట్టుబడిన ట్రాక్టర్లకు జరిమానాలు విధించినా, తోలకాలు మాత్రం ఆగడం లేదు. ట్రిప్పు మట్టి రూ. 5వేల వరకు డిమాండ్ ఉండటంతో రోజువారీ తోలకాల వలన మంచి సంపాదన ఉండటంతో ఎర్ర మట్టి తోలకదారులకు బంగారంగా మారింది.

గతంలో వీఆర్వో, వీఆర్ఏ వ్యవస్థలు ఉండటం వలన గ్రామాల్లో రెవెన్యూ పరంగా జరిగే పనుల పై పూర్తిస్థాయిలో పర్యవేక్షణ జరిపే వెసులుబాటు ఉండేది. ప్రస్తుతం ఆ వ్యవస్థలు లేక పోవడంతో పాటు తహసీల్దార్, గిర్ధావర్లకు భూ సమస్యలు, రిజిస్ట్రేషన్లు తదితర పనుల్లో తలమునకలై ఉన్నారు. మైనింగ్‌కు సంబంధించి లీజు అనుమతులు ఇచ్చిన క్రమంలో ఆట్టి శాఖాధికారులే ఎప్పటికప్పుడు తనిఖీలు చేయాలి. కాని అలా జరగడం లేదని, ఇప్పటికైనా మైనింగ్ అధికారులు స్పందించి అక్రమ మట్టి తవ్వకాలను అరికట్టాలని ప్రజలు కోరుతున్నారు.

ఉరేసుకొని హోటల్ కార్మికుడి ఆత్మహత్య

సత్తుపల్లిరూరల్, ఫిబ్రవరి 18 (ఆంధ్రజ్యోతి): ఓ హోటల్‌లో పనిచేసే కార్మికుడు ఉరివేసుకుని ఆత్మహత్య చేసుకున్న సంఘటన సత్తుపల్లి మండలం గంగారం గ్రామంలో మంగళవారం చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. గ్రామానికి చెందిన కంచి నాగేశ్వరరావు కుమారుడు రాధాకృష్ణ (30) గ్రామంలోని ఓ హోటల్‌లో వర్కర్‌గా పనిచేస్తున్నాడు. ఇంట్లో ఎవరూ లేని సమయంలో ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. కాగా మృతునికి భార్య, కుమారుడు ఉన్నారు. మృతికి గల కారణాలు తెలియరాలేదు. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదుచేసి దర్యాప్తు చేపట్టారు.

చెల్లని చెక్కు కేసులో వ్యక్తికి ఏడాది జైలు


ఖమ్మం లీగల్ ఫిబ్రవరి 18 (ఆంధ్రజ్యోతి): ఖమ్మం నగరంలోని బురహాన్‌పురంకు చెందిన చెల్లని చెక్కు కేసులో నిందితుడైన బ్రహ్మదేవర సోమయ్య కి ఏడాది జైలుశిక్షతో పాటు రూ.ఐదువేల జరిమానా విధిస్తూ ఖమ్మం మద్యపాన అబ్కారి ప్రత్యేక న్యాయస్థానం న్యాయాధికారి రాళ్లబండి శాంతిలత మంగళవారం తీర్పుచెప్పారు. ఖమ్మం నగరంలోని కుమ్మరిబజారుకు చెందిన ఫిర్యాది తవిడిశెట్టి యుగంధర్ వద్ద నిందితుడు తన కుటుంబ అవసరాల నిమిత్తం 2015లో రూ. పది లక్షలను అప్పుగా తీసుకొని అదే రోజు ప్రాంసరీనోటు రాయించి ఇచ్చాడు. తరువాత ఫిర్యాది తన రుణం తిరిగి చెల్లించమని ఒత్తిడిచేయగా 2017లో రూ.14లక్షల 85వేలకు చెక్కు జారీచేసినాడు. అట్టిచెక్కును ఫిర్యాది తన బ్యాంకుఖాతాలో జమచేశాడు. కాగా నిందితుడి తన బ్యాంకు ఖాతాను మూసివేసినట్లుగా బ్యాంకు వారు ఫిర్యాదుకి తెలిపారు. ఫిర్యాదు తన న్యాయవాది ద్వారా లీగల్ నోటీసు జారీచేసి కోర్టులో ప్రైవేటు కేసు దాఖలు చేయగా కేసును విచారించిన న్యాయాధికారి నేరం రుజువు కావడంతో శిక్ష విధిస్తూ తీర్పుచెప్పారు.

చోరీకి పాల్పడుతున్న వ్యక్తి అరెస్టు

ఖమ్మంక్రైం, ఫిబ్రవరి18(ఆంధ్రజ్యోతి): ఓ వ్యక్తి చోరీకి పాల్పడుతుండగా గుర్తించిన స్థానికులు అతడిని పట్టుకుని పోలీసులకు అప్పగించిన సంఘటన మంగళవారం మధ్యాహ్నం ఖమ్మం నగరంలో జరిగింది. నగరంలోని రోటరీనగర్ కాలవ సమీపంలో ఉన్న ఓ ఇంటికి తాళం వేసి ఉండగా రోకలిబండతో తాళం పగులగొట్టేందుకు యత్నిస్తున్నాడు. అది గమనించిన చుట్టుపక్కల వారు అతడిని పట్టుకుని ఖానాపురంహవేలి పోలీసులకు అప్పగించారు. కాగా అతడు పాతనేరస్తుడని, గతంలో కొణిజర్లలో ఓ కేసులో వారంట్ జారీ అయిందని, దీంతో సదరు దొంగను కొణిజర్ల పోలీసులకు అప్పగించినట్టు ఖానాపురంహవేలి పోలీసులు తెలిపారు.

చికిత్స పొందుతూ బస్సు క్లీనర్ మృతి

కుటుంబ సభ్యుల ఆందోళన


శ్రీనివాస్ (ఫైల్)

జూలూరుపాడు, ఫిబ్రవరి 18(ఆంధ్రజ్యోతి): రోడ్డు ప్రమాదంలో గాయపడ్డ కొత్తగూడెంలోని ఓ ప్రయివేట్ పాఠశాలకు చెందిన బస్సు క్లీనర్ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందాడు. మంగళవారం పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. చుంచుపల్లి మండలం రాంనగర్ చెందిన దేశబోయిన శ్రీనివాస్ (56) కొత్తగూడెంలోని ఎస్ఆర్‌డీజీ ప్రయివేట్ పాఠశాలలో బస్సు క్లీనర్‌గా పనిచేస్తున్నాడు. ఈ నెల 13న జరిగిన రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడ్డాడు. చికిత్స కోసం కుటుంబ సభ్యులు తొలుత కొత్తగూడెంలోని ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. మెరుగైన చికిత్స కోసం కొత్తగూడెంలోని ఓ ప్రయివేట్ ఆసుపత్రికి తరలించారు. చికిత్స పొందుతూ సోమవారం అర్థరాత్రి మృతి చెందాడు. మృతుడి కుమార్తె దేశబోయిన యమున ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు హెడ్ కానిస్టేబుల్ దయానంద్ తెలిపారు.


నిరసనకారులతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే కూనంనేని

చుంచుపల్లి, ఫిబ్రవరి 18(ఆంధ్రజ్యోతి): పాఠశాల విద్యార్థులను కాపాడి తనువు చాలించినప్పటికీ క్లీనర్ శ్రీనివాస్ పట్ల పాఠశాల యాజమాన్యం నిర్లక్ష్య వైఖరిని కనబరిచిందని ఆరోపిస్తూ మంగళవారం చుంచుపల్లిలోని ప్రధాన రహదారిపై కుటుంబ సభ్యులు మృతదేహంతో నిరసనకు దిగారు. శ్రీనివాస్ మృతదేహన్ని చుంచుపల్లిలోని రాంనగర్‌కు కుటుంబసభ్యులు తీసుకువెళుతూ మార్గమధ్యలోని ఎస్ఆర్‌డీజీ పాఠశాలలోకి మృతదేహన్ని తీసుకుని వెళ్లేందుకు ప్రయత్నించారు. చుంచుపల్లి సీఐ రాయలవెంకటేశ్వర్లు, ఎస్‌హెచ్‌వో రవికుమార్, జూలూరుపాడు ఎస్ఐ బాదావత్ రవి సంఘటన స్థలానికి చేరుకొని, మృతుడి కుటుంబసభ్యుల నుంచి వివరాలను అడిగి తెలుసుకున్నారు. న్యాయం జరిగేలా చూస్తామని హామీ ఇచ్చి ఆందోళనను విరమింప చేశారు. విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు సంఘటన స్థలానికి చేరుకుని బాధిత కుటుంబసభ్యులతో మాట్లాడి విషయాన్ని తెలుసుకున్నారు. బాధిత కుటుంబానికి న్యాయం జరిగేలా చూడాలని పోలీసులను ఆదేశించారు.

రోడ్డు ప్రమాదంలో యువకుడి మృతి


శేఖర్‌బాబు

జూలూరుపాడు, ఫిబ్రవరి 18(ఆంధ్రజ్యోతి): రోడ్డు ప్రమాదంలో యువకుడు దుర్మరణం చెందిన సంఘటన జూలూరుపాడులో చోటుచేసుకుంది. చంద్రుగొండ మండలంలోని సత్యనారాయణపురం గ్రామానికి చెందిన ఈసం శేఖర్‌బాబు(30) లారీ డ్రైవర్‌గా పనిచేస్తూ జీవనం సాగిస్తున్నాడు. తనకు డబ్బులు అవసరం ఉందని ఖమ్మంలోని తమ్ముడు కుమారస్వామి వద్దకు వెళ్లి తీసుకువస్తానని తన తల్లి ఈసం రాంబాయికి చెప్పి సోమవారం రాత్రి 8 గంటల సమయంలో శేఖర్‌బాబు ద్విచక్ర వాహనంపై ఖ మ్మానికి బయలుదేరాడు. ఈ క్రమంలో జూలూరుపాడులోని ఉపమార్కెట్ యార్డ్ సమీపంలో రాత్రి 11:30 గంటల సమయంలో గుర్తు తెలియని వాహనం ద్విచక్ర వాహనాన్ని ఢీకొంది. ఈ సంఘటనలో ఆతనికి తీవ్ర గాయాలు కావడం తో అక్కడికక్కడే మృతి చెందాడు. మృతుడికి వివాహం కాలేదు. తండ్రి కృష్ణయ్య గత కొంత కాలం క్రితం మృతి చెందడంతో లారీ డ్రైవర్‌గా పనిచేస్తూ శేఖర్‌బాబు తన తల్లి వద్దనే ఉంటున్నాడు. మృతుడి తల్లి రాంబాయి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ బాదావత్ రవి తెలిపారు.



హైటెన్షన్ తీగల వద్ద మంటలు పెట్టవద్దు

ఖమ్మంరూరల్,ఫిబ్రవరి18(ఆంధ్రజ్యోతి):హైటెన్షన్ తీగల వద్ద రైతులు మంటలు పెట్టవద్దని ఖమ్మంరూరల్ తహసీల్దార్ రాంప్రసాద్ మంగళవారం ఓ ప్రకటనలో తెలిపారు. మండలంలో పలు ప్రాంతాల్లో హైటెన్షన్ తీగలు వెళ్తున్నాయిన్నారు. వాటికింద చెత్త, పంట వ్యర్థాలను నిప్పు పెట్టడం వలన పెనుప్రమాదం సంభవించే అవకాశం ఉన్నదని తెలిపారు. హై టెన్షన్ వైర్‌కు దగ్గరలో ఎటువంటి పంటలు, చెట్లు, మొక్కలు నాటవద్దన్నారు. వ్యవసాయబావులు తవ్వడం, పోడవైన లోహపు పైపులు, లారీలు, ట్రాక్టర్లు, ఎడ్లబండ్లు, తీగల కింద నుంచి తీసుకుపోవద్దని తహసీల్దార్ రాంప్రసాద్ సూచించారు.

రైతుబజార్ కూరగాయల ధరలు

(కిలో ఒక్కంటికి రూపాయల్లో)

టమాటా	16 రూ.
వంకాయ	20
గుత్తి వంకాయ	36
బీరకాయ	50
పచ్చిమిర్చి	24
బెండకాయ	38
బెండకాయ	48
పొట్లకాయ	28
దోసకాయ	44-44
చిక్కుడు	38
నాటుచిక్కుడు	70
గోరుచిక్కుడు	54
క్యాబేజీ	20
దొండ	26-34
సొరకాయ	28
క్యారెట్	38
క్యాప్సికం	48
ఆలుగడ్డ	26
ఉల్లిగడ్డ	45-50
కోడిగుడ్ల ట్రే (30 గుడ్లు)	140
కొత్తిమీర కట్ట	10

- ఆంధ్రజ్యోతి, ఖమ్మం మార్కెట్

సినిమా CINEMA

నగరంలో చిత్రాలు..

వినోద:	తండేల్
శ్రీనివాస:	దాకూ మహరాజ్
సాయిరాం:	పట్టుదల
కేపీఎస్:	ఒక పథకం ప్రకారం
తిరుమల:	సంక్రాంతికి వస్తున్నాం
సినీగెలాక్సీ:	డియర్ కృష్ణా

కంటి శిబిరాన్ని పరిశీలించిన డీఎంహెచ్‌వో

ఖమ్మంకలెక్టరేట్,ఫిబ్రవరి18(ఆంధ్రజ్యోతి): జిల్లా జనరల్ ఆస్పత్రిలో పాఠశాల విద్యార్థులకు నిర్వహిస్తున్న కంటిపరీక్షల శిబిరాన్ని మంగళవారం జిల్లా వైద్య ఆరోగ్య శాకాధికారి బి.కళావతిబాయి సందర్శించారు. కంటి పరీక్షల తీరును పరిశీలించి వైద్యులతో చర్చించారు. జిల్లాలో ఆర్బీఎస్కే బృందంలో అప్తాలమిక్ ఆఫీసర్లు రెండు విడతలుగా అన్ని పాఠశాలలో విద్యార్థులకు పరీక్షలు నిర్వహించి 3500 మందికి కంటి సమస్యలు ఉన్నట్లు గుర్తించినట్లు తెలిపారు. కంటి వైద్యులచే స్క్రీనింగ్ జరిపి అవసరమైన విద్యార్థులకు కళ్లజోళ్లు పంపిణి చేస్తామని ఆమె చెప్పారు. ఆపరేషన్ అవసరం అనుకుంటే హైదరాబాద్ పంపి వారికి చికిత్సలు అందిస్తామన్నారు.



కంటి పరీక్షల విభాగాన్ని పరిశీలిస్తున్న డీఎంహెచ్‌వో

ఈ కార్యక్రమంలో జిల్లా ఇమ్యూనైజషన్ అధికారి డాక్టర్ చందునాయక్, డెమో సాంబశివ రెడ్డి, కంటి వైద్యులు పాల్గొన్నారు.

టీడీపీ మండల అధ్యక్షులకు సన్మానం

ఖమ్మంరూరల్,ఫిబ్రవరి18 (ఆంధ్రజ్యోతి): మండల అధ్యక్షుడు సానబోయిన శ్రీనివాస్ గౌడ్‌ను హైదరాబాద్‌లోని ఎన్టీఆర్ భవన్‌లో మంగళవారం పొలిట్ బ్యూరో సభ్యుడు బక్కని నరసింహరావు, టీటీడీ బోర్డు సభ్యుడు నర్సిరెడ్డి మంగళవారం సన్మానించారు. పార్టీ సభ్యత్వ నమోదులో రూరల్ మండలంలో ఎక్కువ సభ్యత్వాలు నమోదు చేసినందున శ్రీనివాస్‌ను సన్మానించారు.

తిరుమలాయపాలెం: జిల్లానాయకులు కొండబాల కరుణాకర్‌కు మంగళవారం పార్టీనేతలు సన్మానించారు. జిల్లాలో టీడీపీలో సభ్యత్వ నమోదులో చురుగ్గా పాల్గొని పెద్దఎత్తున పార్టీలో చేర్పించటంతో మంగళవారం రాష్ట్ర కమిటీ నాయకులు అభినందించారు.

ఉత్తమ ఫలితాలు సాధించాలి

అదనపు కలెక్టర్ శ్రీజ

కామేపల్లి, ఫిబ్రవరి18(ఆంధ్రజ్యోతి): పదోతరగతి విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించాలని ఖమ్మం అడిషనల్ కలెక్టర్ శ్రీజ సూచించారు. మంగళవారం పాత లింగాల కేజీబీవీ పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. విద్యార్థినులతో మాట్లాడుతూ విద్యార్థులు కష్టపడి కాకుండా ఇష్టంతో చదివేలా చూడాలన్నారు. పాఠ్యంశాలు ప్రతీ విద్యార్థి సంపూర్ణ విజ్ఞానం కలిగేలా చేయాలని స్పెషల్ ఆఫీసర్ స్వాతికి సూచించారు. ఒత్తిడి లేకుండా విద్యార్థులను చదివేవిధంగా తయారు చేయాలన్నారు. అనంతరం విద్యార్థినుల మెను పరిశీలించారు. భోజనాలను తనిఖీ చేశారు. రికార్డులు వివరాలను పరిశీలించారు.



భోజనాన్ని పరిశీలిస్తున్న అడిషనల్ కలెక్టర్ శ్రీజ

ఖిల్లాకు కొత్త కళ

- కేఎంసీ ఆధ్వర్యంలో ముమ్మరంగా పారిశుధ్య పనులు
- పర్యాటకులకు ఆహ్లాదం కలిగించేలా తీర్చిదిద్దుతున్న అధికారులు







ఖమ్మంసంక్షేమవిభాగం, ఫిబ్రవరి18 (ఆంధ్రజ్యోతి): ఖమ్మం నగరానికి తలమానికంగా ఉన్న చారిత్రక ఖిల్లా ఎట్టకేలకు పరిశుభ్రతను సంతరించుకుంటోంది. కలెక్టర్ ముజమ్మిల్‌ఖాన్, కేఎంసీ కమిషనర్ అభిషేక్ అగస్త్య ఇటీవల ఖిల్లాను పరిశీలించారు. ఈ సందర్భంగా అక్కడ అపరిశుభ్రతను గమనించారు. దీంతో వారి ఆదేశాల మేరకు ఖమ్మం నగర పాలక సంస్థ ఆధ్వర్యంలో ఐదు రోజులుగా ప్రత్యేక పారిశుధ్య పనులు చేపట్టారు. కేఎంసీ డీఆర్ఎఫ్, పారిశుధ్య విభాగాలకు చెందిన 20మంది కార్మికులతో క్లీన్ ఖిల్లా పనులు చేపట్టారు. రాళ్ల మధ్యలో ఉన్న పిచ్చి మొక్కలు, ప్లాస్టిక్ వ్యర్థాలను తొలగిస్తున్నారు. ఇప్పటికే ఖిల్లాకు వెళ్లే రహదారి మెట్లను పరిశుభ్రం చేశారు. ఎండిపోయిన, కొమ్మలు గడ్డిని కాల్చి వేశారు. ముళ్ల పొదలను తొలగిస్తున్నారు. వ్యర్థాలను ట్రాక్టర్‌ల నుంచి లిఫ్టింగ్ చేసి డంపింగ్‌యార్డుకు తరలిస్తున్నారు. పారిశుధ్య పర్యవేక్షకుడు సాంబయ్య పర్యవేక్షణలో శానిటరీ ఇన్‌స్పెక్టర్ మల్లయ్య ఉదయం 5గంటల నుంచి మధ్యాహ్నం వరకు ఖిల్లాలో పారిశుధ్య పనులు నిర్వహిస్తున్నారు. కాగా మరో 15 రోజులు పాటు ఈ స్పెషల్ డ్రైవ్ కొనసాగనుంది. దీంతో కొత్త అందాలతో ఖిల్లా దర్శనమివ్వబోతోంది

కార్పొరేషన్ ఎన్నికల్లో అత్యధిక స్థానాలు గెలవాలి

- సీపీఎం రాష్ట్ర కార్యదర్శి వర్గసభ్యుడు నున్నా

ఖమ్మంచర్చికాంపౌండ్, ఫిబ్రవరి18 (ఆంధ్రజ్యోతి): రానున్న ఖమ్మం కార్పొరేషన్ ఎన్నికల్లో సీపీఎం అత్యధిక స్థానాల్లో గెలుపే లక్ష్యంగా ముందుకెళ్తామని ఆ పార్టీ రాష్ట్ర కార్యదర్శివర్గసభ్యుడు నున్నా నాగేశ్వరరావు పేర్కొన్నారు. మంగళవారం నగరంలోని ముస్తాఫానగర్‌లో సీపీఎం పార్టీలో చేరిన యూత్‌సభ్యులకు పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఖమ్మంలో అభివృద్ధికి సీపీఎం అధికారంలో ఉన్నప్పుడు ప్రణాళికాబద్ధంగా కృషి చేశామన్నారు. తర్వాత కాలంలో అధికారంలోకి వచ్చిన పార్టీలు అభివృద్ధిని గాలికి వదిలేసి ప్రజలపై భారాలు మోపాయన్నారు. ఖమ్మంనగరంలో సమస్యలపై ఆందోళనలు నిర్వహించి వాటి పరిష్కారానికి కృషి చేసింది సీపీఎం మాత్రమేనన్నారు. సమస్యలు పరిష్కారం కావాలంటే రాబోయే కార్పొరేషన్ ఎన్నికల్లో సీపీఎం అభ్యర్థులను ప్రజలు గెలిపించుకోవాల్సిన అవసరం ఉందన్నారు. ప్రజాసమస్యల కోసం పాటుపడేవారిని మాత్రమే గెలిపించాలని కోరారు. ప్రజాసమస్యల కోసం పాటుపడేవారిని మాత్రమే గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీపీఎం రాష్ట్ర కమిటీసభ్యులు యర్రా శ్రీకాంత్, ఖమ్మండివిజన్ కార్యదర్శి వై.విక్రమ్, ఎంఎ జబ్బార్, ఎస్‌కేమీరాసాహెబ్, షేక్ బషీర్, నాగుల్‌మీరా తదితరులు పాల్గొన్నారు.

వీవీపాలెం ఆరోగ్య ఉపకేంద్రం భేష్

- అసంక్రమిత వ్యాధులకు మంచి వైద్యసేవలు
- అభినందించిన ఐసీఎంఆర్, ఎన్సీడీ బృందం

రఘునాథపాలెం,ఫిబ్రవరి18(ఆంధ్రజ్యోతి): మంచుకొండ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని వీ వెంకటాయపాలెం ఆరోగ్య ఉపకేంద్రంలో ఆయుష్మాన్ పరిధిలో దీర్ఘకాలిక వ్యాధిగ్రస్తులకు అసంక్రమిత వైద్యసేవలు మంచిగా అందుతున్నాయని నాన్ కమ్యూనికబుల్ డిసీజ్ బృందం సభ్యులు అభినందించారు. మంగళవారం వీవీ పాలేం ఆరోగ్య ఉపకేంద్రాన్ని ఐసీఎంఆర్, ఎన్సీడీ సమన్వయకర్తలు రోహిత్, మాలతి తనిఖీ చేశారు. దీర్ఘకాలిక వ్యాధిగ్రస్తులు, అసంక్రమిత వ్యాధులకు అందుతున్న వైద్యసేవలను పరిశీలించారు. రికార్డులను తనిఖీలు చేశారు. మధుమేహం, రక్తపోటు వ్యాధిగ్రస్తుల వద్దకు వెళ్లి వాకబు చేశారు. వైద్యసేవలతో పాటుగా రికార్డుల నిర్వాహణ తీరు బాగుందని కితాబునిచ్చారు. ఎన్సీడీ సాఫ్టువేర్‌లో వచ్చిన నూతన మార్పులను ఏఎన్ఎంలు మేడా పుష్పావతి, పర్వీన్‌కు తెలియజేశారు. వైద్య పర్యవేక్షకులు తాళ్లూరి శ్రీకాంత్, హెల్త్ ఎడ్యూకేటర్ శారద, హెల్త్ ప్రొవైడర్ మౌనిక, హెచ్‌వీ పద్మ ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.



రికార్డులు పరిశీలిస్తున్న బృందం

కాలువ మరమ్మతులకు నిధులు కేటాయించండి

ఎమ్మెల్యే కనకయ్యకు వినతిపత్రం అందజేసిన రైతులు

కామేపల్లి,ఫిబ్రవరి18(ఆంధ్రజ్యోతి): పింజరమడుగు జవహర్‌లాల్ లిఫ్ట్ ఇరిగేషన్ కాలువ మరమత్తులకు నిధులు కేటాయించాలని పింజరమడుగు రైతులు ఇల్లెందు ఎమ్మెల్యే కోరం కనకయ్యకు వినతిపత్రం అందజేశారు. మంగళవారం ఇల్లెందు క్యాంపు కార్యాలయంలో వినతి పత్రం అందజేశారు. ఆయకట్టు కింద పెద్దచెరువు,చిన్న చెరువులకు కలిపి సుమారు 200ఎకరాలు సాగు చేస్తున్నారని, చెరువులో నీళ్లు ఉంటే చుట్టు పక్కల రైతుల బావులలో నీళ్ల ఉంటాయని అన్నారు. రెండుమోటర్లు శిథిలావ్యవస్థలో ఉన్నాయని, మరమత్తులకు నిధులు కేటాయించే విధంగా చర్యలు తీసుకోవాలని రైతులు ఎమ్మెల్యేను కోరారు.ఈ కార్యక్రమంలో సొసైటీ వైస్ చైర్మన్ గుజ్జర్లపూడి రాంబాబు, మాజీ ఎంపీటీసీ నల్లమోతు లక్ష్మయ్య, దమ్మలపాటి సత్యనారాయణ, వింజం నాగభూషణం, మాజీ సర్పంచ్ దేవిభాషమాన్‌సింగ్, సత్యనారాయణ, హర్ష్యగర్ల, కేవు, రామారావు పాల్గొన్నారు.

సాధ్యమైనన్ని కేసులను త్వరగా పరిష్కరించాలి

- 6వ అదనపు జిల్లా న్యాయాధికారి మారగాని శ్రీనివాస్

సత్తుపల్లిరూరల్, ఫిబ్రవరి 18 (ఆంధ్రజ్యోతి): జాతీయ లోక్ అదాలత్‌లో సాధ్యమైనన్ని కేసు లు రాజీమార్గంలో పరిష్కరించే విధంగా చూడాలని 6వ అదనపు జిల్లా న్యాయాధికారి మారగాని శ్రీనివాస్ అధికారులను కోరారు. మంగళవారం సత్తుపల్లి కోర్టు ఆవరణలో న్యాయాధికారులు, న్యాయవాదులు, డివిజన్‌లోని పోలీస్ అధికారులతో సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పోలీస్ స్టేషన్ల పరిధిలో పెండింగ్‌లోని కేసులపై సమీక్షించారు. జాతీయ లోక్ అదాలత్‌లోనే సత్వర పరిష్కారం లభిస్తుందని, కక్షిదారులను సంప్రదించి రాజీ కుదర్చాలనీ సూచించారు. రాజీమార్గం ద్వారా క్రిమినల్, కాంపౌండబుల్, డ్రంక్ అండ్ డ్రైవ్, మెయింటెనెన్స్ కేసులను పరిష్కరించుకునేలా చొరవ చూపి విజయవంతం చేయాలని కోరారు. కా ర్యక్రమంలో సీనియర్ సివిల్ న్యాయాధికారి ఎస్‌కే. మీరాఖాసీం, జూనియర్ సివిల్ న్యా యాధికారి ఎస్‌కే.ఆయేషాషరీన్, 4క్లాస్ మేజిస్ట్రేట్ గోపాలరావు, కల్లూరు ఏసీపీ ఏ.రఘు, న్యాయవాదులు పాల్గొన్నారు.



ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీజేపీ గెలుపు ఖాయం

పదాధికారుల సమావేశంలో బీజేపీ సంఘటనా ప్రధాన కార్యదర్శి చంద్రశేఖర్

ఖమ్మంబైపాస్‌రోడ్, ఫిబ్రవరి18(ఆంధ్రజ్యోతి): త్వరలో జరిగే ఖమ్మం,వరంగల్, నల్గొండ టీచర్స్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీజేపీఅభ్యర్థి పులి సర్వోత్తమరెడ్డి గెలుపు ఖాయమని బీజేపీ రాష్ట్ర సంఘటనా ప్రధాన కార్యదర్శి చంద్రశేఖర్ అన్నారు నగరలోని ఓ హోటల్‌లో మంగళవారం నిర్వహించిన పదాధికారుల సమావేశంలో ప్రసంగించారు. ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీఆర్ఎస్, కాంగ్రెస్‌పార్టీలు కనీసం అభ్యర్థిని కూడా నిలబెట్టలేకపోయిందని, ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఓటమిని ఈరెండు పార్టీలు ముందే అంగీకరించాయన్నారు. నరేంద్రమోదీ పట్లదేశ ప్రజలకు ఉన్న నమ్మకం, అభివృద్ధితో ప్రజలు ఆకర్షితులై బీజేపీ వైపు చూస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా అధ్యక్షుడు గల్లా సత్యనారాయణ, మాజీ ఎమ్మెల్యే శానంపుడి సైదిరెడ్డి, బేతి సుభాష్‌రెడ్డి, జిల్లా ఇన్‌చార్జి చాడ శ్రీనివాస్ పాల్గొన్నారు.



మాట్లాడుతున్న చంద్రశేఖర్

రోడ్డు ప్రమాదంలో వ్యక్తి దుర్మరణం

ఖమ్మంరూరల్, ఫిబ్రవరి18 (ఆంధ్రజ్యోతి): గుర్తు తెలియని వాహనం ఢీకొని గుర్తు తెలియని వ్యక్తి మృతి చెందాడు. ఈ సంఘటన ఏదులాపురం మున్సిపాలిటి పరిధిలోని ఏదులాపురం క్రాస్‌రోడ్డు వద్ద మంగళవారంరాత్రి చోటుచేసుకుంది. సుమారు 35ఏళ్ల గుర్తు తెలియని వ్యక్తి రోడ్డు వెంట నుడుచుకుంటూ వెళుతున్నాడు. ఈక్రమంలో గుర్తు తెలియని వాహనం ఢీ కొట్టింది. దీంతో ఆవ్యక్తి అక్కడికక్కడే మృతి చెందాడు. పోలీసులు వెంటనే అన్నం శ్రీనివాస్ ద్వారా మృతదేహన్ని ఖమ్మం ప్రభుత్వాసుపత్రికి తరలించారు. పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

సబ్ జూనియర్ కబడ్డీ జట్ల ఎంపిక

ఖమ్మం స్పోర్ట్స్, ఫిబ్రవరి 18(ఆంధ్రజ్యోతి): జిల్లా కబడ్డీ అసోసియేషన్ ఆధ్వర్యంలో మంగళవారం సర్దార్‌పటేల్ స్టేడియంలో జిల్లా సబ్ జూనియర్ కబడ్డీ జటన్లు ఎంపిక చేశారు. ఎంపికలకు జిల్లా వ్యాప్తంగా 120 మంది బాలురు, 75మంది బాలికలు హాజరైనారు. ఎంపికలను జిల్లా కబడ్డీ అసోసియేషన్ అధ్యక్షుడు తుంబూరు దయాకర్‌రెడ్డి, డీవైఎస్‌వో సునిల్‌రెడ్డి క్రీడాకారులను పరిచయం చేసుకొని ప్రారంభించారు. క్రీడాకారులను జిల్లా జట్టుకు ఎంపికచేసి ఈనెల 20 నుంచి 23 వరకు వికారాబాద్‌లో జరిగే రాష్ట్ర స్థాయి పోటీలకు పంపుతామని తెలిపారు.



ఉత్సాహంగా రాజీవ్ క్రికెట్ పోటీలు

ఖమ్మంస్పోర్ట్స్,ఫిబ్రవరి18(ఆంధ్రజ్యోతి):నగరంలోనిసర్దార్‌పటేల్ స్టేడియంలో జరుగుతున్న రాజీవ్ ట్రోఫీ ఉమ్మడి జిల్లా స్థాయి క్రికెట్ పోటీలు ఉత్సాహంగా కొనసాగుతున్నాయి. మూడోరోజు పోటీలను కాంగ్రెస్ నాయకుడు తుంబూరు దయాకర్‌రెడ్డి క్రీడాకారులను పరిచయం చేసుకొని ప్రారంభించారు. ఆటల్లో రాణించి గుర్తింపు తెచ్చుకోవాలని అన్నారు. క్రీడల్లో విజయం సాధించి ఖమ్మం ఖ్యాతిని ఇనుమడింప చేయాలని అన్నారు. కార్యక్రమంలో డీవైఎస్‌వో సునిల్‌రెడ్డి టోర్నీ నిర్వాహకులు మతిన్, నిరంజన్, పరీద్‌ఖాద్రి తదితరులు ఉన్నారు.



స్కేటింగ్ పోటీలో సర్వజ్ఞ విద్యార్థుల ప్రతిభ



ఖమ్మంస్పోర్ట్స్,ఫిబ్రవరి18(ఆంధ్రజ్యోతి): ఇటీవల హైదరాబాద్‌లో జరిగిన రాష్ట్ర స్థాయి రోలర్‌స్కేటింగ్ పోటీలో తమ పాఠశాలలో 2వతరగతి చదువుతున్న కర్ణిక, త్రినయన్ ప్రథమ, ద్వితీయ బహుమతులు సాధించారని పాఠశాల డైరెక్టర్లు రాజావాసిరెడ్డి నాగేంద్రకుమార్, నీలిమ తెలిపారు. మంగళవారం పాఠశాలలో విద్యార్థులను అభినందించారు.

ఏఐహెచ్ఆర్ కల్లూరు అధ్యక్షుడిగా నాగేశ్వరరావు

కల్లూరు,ఫిబ్రవరి 18(ఆంధ్రజ్యోతి): కల్లూరు మండల అఖిల భారత మానవ హక్కుల పరిషత్(ఏఐహెచ్ఆర్) అధ్యక్షుడిగా సాతునూరి నాగేశ్వరరావు నియమితులయ్యారు. మంగళవారం ఏఐహెచ్ఆర్ రాష్ట్ర అధ్యక్షుడు కటూకూరి రత్న తారక రాజన్న చేతుల మీదుగా నాగేశ్వరరావుకు నియామక పత్రాన్ని అందజేశారు.

ఆశ్రమ పాఠశాల తనిఖీ

ఖమ్మంరూరల్,ఫిబ్రవరి18(ఆంధ్రజ్యోతి):మండల పరిధిలోని గొల్లగూడెం గ్రామంలోని గురుకుల ఆశ్రమపాఠశాలను మంగళవారం తహసీల్దార్ రాంప్రసాద్ తనిఖీ చేశారు. పాఠశాలలోని వంటగదులు, కిచెన్, మెను తదితర వాటిని పరిశీలించారు. విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలని అధికారులను ఆదేశించారు. అనంతరం విద్యార్థులతో కలిసి తహసీల్దార్ మధ్యాహ్న భోజనం చేశారు.

నిత్యావసరాల పంపిణీ



తిరుమలాయపాలెం,ఫిబ్రవరి18(ఆంధ్రజ్యోతి): మండలంలో పలు కుటుంబాలకు చెగువేరా భూపతి ఫౌండేషన్ చైర్మన్ గద్దల చంద్రశేఖర్ ఆధ్వర్యంలో పలు కుటుంబాలకు నిత్యావసర సరుకులు పంపిణీ చేశారు. మహ్మదాపురరం గ్రామానికి చెందిన యాతాకుల పెంటయ్య, యల్లమ్మ,అంగడి మంజుల కుటుంబసభ్యులకు, బొల్లెపల్లి సరిత కుటుబసభ్యులకు నిత్యావసరాలు అందించారు. ఈకార్యక్రమలో గంటా భీమయ్య, రామారావు, సందీప్, రాధిక, సుదర్శన్ పాల్గొన్నారు.

చెంచురత్నయ్యకు డాక్టరేట్



ఖమ్మంఖానాపురంహవేలి ఫిబ్రవరి 18(ఆంధ్రజ్యోతి): నగరంలోని ఎస్ఆర్‌బీజీఎన్ఆర్ డిగ్రీ కళాశాలలో జువాలజీ అసిస్టెంట్ ప్రొఫెసర్ బండారు చెంచురత్నయ్యకు తిరుపతి శ్రీ వెంకటేశ్వర విశ్వవిద్యాలయం డాక్టరేట్ ప్రకటించింది. ఎస్వి యూనివర్శిటి జూవాలజీ విభాగం రిటైర్డ్ ప్రొఫెసర్ ఏ ఉషారాణి పర్యవేక్షణలో ఆర్సినిక్ ఇండ్యూస్డ్ టాక్సీ సిటి అండ్ ఇట్స్ బయో కెమికల్ ఎఫెక్ట్ ఆన్ ది సెలెక్టెడ్ టిష్యూస్ ఆఫ్ మెల్ ఆల్బినో ర్యాట్ అనే అంశంపై పరిశోధనకు డాక్టరేట్ లభించిందని ప్రిన్సిపాల్ తెలిపారు.

తాగునీటి సమస్య రావొద్దు

కొణిజర్ల, ఫిబ్రవరి18(ఆంధ్రజ్యోతి): వేసవికాలం దృష్ట్యా గ్రామాలలో తాగునీటి సమస్యను రానివోద్దని, ముందుస్తుగా ప్రణాళికలను సిద్ధం చేయాలని ఎంపీడీవో రోజారాణి పంచాయతీ కార్యదర్శులకు సూచించారు. మంగళవారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో మండలంలోని 27 గ్రామ పంచాయతీల కార్యదర్శులతో మిషన్ భగీరథ ఏఈలతో నిర్వహించిన కలిసి సమీక్షా సమావేశంలో పాల్గొని మాట్లాడారు.

ఎమ్మెల్సీ అభ్యర్థి ప్రచారం

ఖమ్మంచర్చికాంపౌండ్,ఫిబ్రవరి18(ఆంధ్రజ్యోతి): ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఉపాధ్యాయుల సమస్యలపరిష్కారానికి కృషి చేసే వారిని ఎన్నుకోవాలని ఎమ్మెల్సీ అభ్యర్థి పన్నాల గోపాల్‌రెడ్డి కోరారు. మంగళవారం నగరంలోని ప్రెస్ క్లబ్‌లో ఏర్పాటుచేసిన విలేరుల సమావేశంలో మాట్లాడారు.

నిధులు కేటాయించండి

తిరుమలాయపాలెం, ఫిబ్రవరి18(ఆంధ్రజ్యోతి): దళిత వాడల అభివృద్ధికి ప్రభుత్వం నిధులు కేటాయించాలని కేవీపీఎస్ జిల్లానాయకులు కొమ్ము శ్రీను పేర్కొన్నారు. మంగళవారం మండలంలోని దమ్మాయిగూడెం, మేదిడపల్లి, సుబ్లేడు, హస్నాబాద్, బచ్చోడు, పాతర్లపాడు, బీరోలు తదితర గ్రామాల్లో కేవీపీఎస్ డివిజన్ మహాసభ విజయవంతం కోరుతూ ప్రచారం నిర్వహించారు. 23న ఖమ్మంరూరల్ మండలం రాంలీలా ఫంక్షన్‌హాల్లో డివిజన్ స్థాయి సదస్సు జరుగుతందని తెలిపారు. ఈకార్యక్రమంలో వశపొంగు రాము, దాసరి మహేందర్,రమేష్, రవి, వీరన్న, ఉపేందర్ పాల్గొన్నారు.

భాగ్యరెడ్డివర్మ సేవలు మరువలేనివి

ఖమ్మంచర్చికాంపౌండ్, ఫిబ్రవరి18 (ఆంధ్రజ్యోతి): సంఘసంస్కర్త దళితుల చైతన్యానికి, విద్యాభివృద్ధికి కృషిచేసిన మాదరి భాగ్యరెడ్డివర్మ 86వవర్ధంతిని అంబేద్కర్ ప్రజాసంక్షేమ సంఘం ఆధ్వర్యంలో మంగళవారం నిర్వహించారు. సంఘం కార్యాలయంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో జాతీయ అధ్యక్షుడు లింగాల రవికుమార్, మోటపోతుల బాబురావు, దామల్ల సత్యనారాయణ పాల్గొన్నారు.

లింక్‌రోడ్లకు మహర్దశ

ఏన్కూరు, ఫిబ్రవరి18(ఆంధ్రజ్యోతి): గిరిజన గ్రామాల లింక్‌రోడ్లకు మహర్దశ పట్టనుంది. వైరా ఎమ్మెల్యే మాలోతు రాందాస్‌నాయక్ ప్రత్యేక చొరవ తీసుకుని నిధులు మంజూరుచేయించారు. భగవాన్‌నాయక్ తండా నుంచి ఇందిరానగర్‌కాలనీ వరకు, భగవాన్‌నాయక్‌తండా నుంచి రేపల్లేవాడ వర కు ఎస్టీఎస్‌డీఎఫ్ నిధుల నుంచి రూ.2కోట్లు, ఒంటిగుడిసె నుంచి సూరారం వరకు రూ.3కోట్లు బీటీ రోడ్డు నిర్మాణానికి నిధులు మంజూరయ్యాయి. ఎంఆర్ఆర్ నిధుల నుంచి పీకే బంజర రోడ్డు మరమ్మతులకు రూ.60 లక్షలు, తూతక్కలింగన్నపేట నుంచి కేసుపల్లి వరకు రోడ్డు మరమ్మతులకు రూ.1.80 కోట్లు మంజూరయ్యాయి. ఉపాధ్యాయ ఎమ్మెల్సీ కోడ్ ముగియగానే టెండర్లు పిలిచి పనులు ప్రారంభించేందుకు అధికారులు చర్యలు చేపడుతున్నారు.



గుంతలమయంగా ఉన్న ఇందిరానగర్ నుంచి భగవాన్‌నాయక్‌తండాకు వెళ్లే రోడ్డు

శిథిలావస్థకు చేరిన కల్వర్టు



ఇల్లూరు-దేశినేని గ్రామాల మధ్య దెబ్బతిన్న కల్వర్టు

మధిర రూరల్, ఫిబ్రవరి 18 (ఆంధ్రజ్యోతి): మధిర మండలం ఇల్లూరు-దేశినేని పాలెం గ్రామాల మధ్య వాగుపై ఉన్న కల్వర్టు పూర్తిగా దెబ్బతిన్నది. దీంతో ఈ రోడ్డుపై ప్రయాణించే వాహనదారులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. ఈ రెండు గ్రామాల మధ్య వాగుపై కల్వర్టు నిర్మాణం చేపట్టి చాలా ఏళ్లు అయింది. ఈ వాగుపై నిత్యం నీళ్లు ప్రవహిస్తూ ఉంటాయి. గత మూడేళ్ల నుంచే ఈ కల్వర్టు పూర్తిగా ఆనవాలు కోల్పోయి స్లాబ్ పెచ్చులూడి అధ్వానంగా మారింది. ఇటీవల కురిసిన భారీ వర్షాలకు మరింతగా దెబ్బతిన్నది. దీంతో ప్రజలు కల్వర్టు మీదుగా ప్రయాణించాలంటే భయాందోళనలకు గురవుతున్నారు. ముఖ్యంగా ట్రాక్టర్లు, లారీలు వంటి వాహనాలు ఈ కల్వర్టుపై ఎక్కడ దిగబడతాయోనని, ప్రమాదాలు చోటుచేసుకుంటాయోనని ఆందోళన చెందుతున్నారు. నూతనంగా కల్వర్టును నిర్మించాలని స్థానికులు కోరుతున్నారు.

సాధ్యమైనన్ని కేసులను త్వరగా పరిష్కరించాలి

» 6వ అదనపు జిల్లా న్యాయాధికారి మారగాని శ్రీనివాస్



మాట్లాడుతున్న న్యాయాధికారి మారగాని శ్రీనివాస్

సత్తుపల్లిరూరల్, ఫిబ్రవరి 18 (ఆంధ్రజ్యోతి): జాతీయ లోక్ అదాలత్‌లో సాధ్యమైనన్ని కేసులు రాజీమార్గంలో పరిష్కరించే విధంగా చూడాలని 6వ అదనపు జిల్లా న్యా యాధికారి మారగాని శ్రీనివాస్ అధికారులను కోరారు. మంగళవారం సత్తుపల్లి కోర్టు ఆవరణలో న్యాయాధికారులు, న్యాయవాదులు, డివిజన్‌లోని పోలీస్ అధికారులతో సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పోలీస్ స్టేషన్ల పరిధిలో పెండింగ్‌లోని కేసులపై సమీక్షించారు. జాతీయ లోక్ అదాలత్‌లోనే సత్వర పరిష్కారం లభిస్తుందని, కక్షిదారులను సంప్రదించి రాజీ కుదర్చాలనీ సూచించారు. రాజీమార్గం ద్వారా క్రిమినల్, కాంపౌండబుల్, డ్రంక్ అండ్ డ్రైవ్, మెయింటెనెన్స్ కేసులను పరిష్కరించుకునేలా చొరవ చూపి విజయవంతం చేయాలని కోరారు. కా ర్యక్రమంలో సీనియర్ సివిల్ న్యాయాధికారి ఎస్‌కే. మీరాఖాసీం, జూనియర్ సివిల్ న్యా యాధికారి ఎస్‌కే.ఆయేషాషరీన్, 4క్లాస్ మేజిస్ట్రేట్ గోపాలరావు, కల్లూరు ఏసీపీ ఏ.రఘు, న్యాయవాదులు పాల్గొన్నారు.

ముదిగొండలో ఈజీఎస్ పనులపై సామాజిక తనిఖీ



సామాజిక తనిఖీ నిర్వహిస్తున్న దృశ్యం

ముదిగొండ, ఫిబ్రవరి 18(ఆంధ్రజ్యోతి): 16వ విడత ఉపాధి హామీ పనులపై మంగళవారం ముదిగొండ స్త్రీశక్తి భవనంలో మంగళవారం సామాజిక తనిఖీ ప్రజావేదిక నిర్వహించారు. మండలంలోని 25 గ్రామ పంచాయతీల్లో ఉపాధి హామీ పథకం కింద చేపట్టిన 3.85కోట్ల పనులకు సంబంధించి వివరాలను సేకరించారు. పదిమంది బృందం సభ్యులు ఈజీఎస్ పనులను తనిఖీ చేశారు. రికార్డుల్లో అప్‌డేట్ లేకపోవడంతో రూ.3వేల జరిమానా, రూ.8వేల రికవరీ చేయాలని ఆదేశించారు. ఈ ప్రజావేదికకు అదనపు ఆర్డీవో చుంచు శ్రీనివాసరావు, జిల్లా విజిలెన్స్ అధికారి సక్రియా, ఏడీవీవో పవన్, ఏపీడీ శ్రీదేవి, ఏపీవో రంగనాయకమ్మ, సీసీ శ్రీనివాసరావు, తదితరులు పాల్గొన్నారు.

బాధితుడిని పరామర్శించిన ఈటెల



వైద్యులతో మాట్లాడుతున్న ఎంపీ ఈటెల రాజేందర్

బోనకల్, ఫిబ్రవరి 18(ఆంధ్రజ్యోతి): మండలంలోని బోనకల్ గ్రామానికి చెందిన గుగులోతు వసంతరావు ఇటీవల జరిగిన రోడ్డు ప్రమాదంలో గాయపడ్డాడు. ఖమ్మంలోని ప్రైవేటు ఆసుపత్రిలో చికిత్స పొందుతుండగా మంగళవారం మల్కాజ్‌గిరి ఎంపీ ఈటెల రాజేందర్ పరామర్శించారు. త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. మెరుగైన వైద్య సేవలందించాలని వైద్యులకు సూచించారు. గాయపడ్డ క్షతగాత్రుడు బీజేపీ జిల్లా ఉపాధ్యక్షుడు గుగులోతు నాగేశ్వరరావు సోదరుడు కావడంతో ఆయన ఆసుపత్రికి వచ్చారు. పలువురు అనారోగ్య బాధితులను కూడా పరామర్శించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యేలు పెత్తి శుభాష్‌రెడ్డి, శానంపుడి సైదిరెడ్డి, ఎమ్మెల్సీ జిల్లా ఇన్‌చార్జి చడా శ్రీనివాసరెడ్డి, బీజేపీ జిల్లా అధ్యక్షుడు గల్లా సత్యనారాయణ, డాక్టర్ శీలం పాపారావు, సేలిందర్‌రెడ్డి, శ్యామ్‌రాథోడ్, అంజయ్య, ఉపేందర్, ఏలూరి నాగేశ్వరరావు, చావా కిరణ్, చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

శాంతిని నెలకొల్పేందుకు కృషి చేయాలి

● ఎమ్మెల్యే మట్టా రాగమయి



మాట్లాడుతున్న ఎమ్మెల్యే మట్టా రాగమయి

సత్తుపల్లిరూరల్, ఫిబ్రవరి 18 (ఆంధ్రజ్యోతి): ముస్లింలు అంటేనే శాంతిని నెలకొల్పేవారని సత్తుపల్లి ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి అన్నారు. జమాతే ఇస్లామీ హింద్ మహిళా విభాగం ఆధ్వర్యంలో మంగళవారం స్థానిక లక్ష్మీప్రసన్న ఫంక్షన్‌హాల్‌లో ఇస్తేఖ్ బాల్-ఏ-రంజాన్‌లో ఆమె పాల్గొన్నారు. మంచిని, మానవత్వాన్ని పెంచి, సమాజంలో శాంతి, సామరస్యాన్ని పెంచే రంజాన్ మాసానికి స్వాగతం పలుకుదామన్నారు. మనందరి సృష్టికర్త అయిన దేవుడు ఒక్కడేనని, పుట్టిన ప్రతిజీవికి మరణం తధ్యమని, ఈ చావు పుట్టుకల నడుమ జీవిత మర్మాన్ని వివరించి సరైన మార్గం చూపే ఖురాన్ అవతరణ రంజాన్ మాసంలో జరిగిందన్నారు. కార్యక్రమంలో దౌలతున్నీసాబేగం, షేక్ అబ్దుల్ బాసిత్, ఇస్రత్ భాను సాహేబా, ఆస్మా అంజుమ్‌సాహెబ్, షాజియభేగం, రీనా మోతీసాహెబా, పర్వీన్ సాహెబా తదితరులు పాల్గొన్నారు.

21న జరిగే రాష్ట్ర మహాసభను జయప్రదం చేయండి

తల్లాడ, ఫిబ్రవరి 18 (ఆంధ్రజ్యోతి): ఖమ్మంలోని రామనర్సయ్య విద్యాన కేంద్రంలో ఈనెల 21న జరిగే ప్రగతిశీల హమాలీ అండ్ మిల్లు వర్కర్స్ యూనియన్ రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయాలని యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దారావత్ శ్రీనివాసరావు పిలుపునిచ్చారు. మంగళవారం తల్లాడలో రాష్ట్ర మహాసభల ప్రచార పోస్టర్‌ను ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగామాట్లాడుతూ రాష్ట్రంలో ఐదు లక్షల మందికిపైగా హమాలీలు వివిధ రంగాల్లో పనిచేస్తున్నప్పటికీ వారికి ఎటువంటి చట్టబద్ధమైన హక్కులు లేక శ్రమ దోపిడీకి గురవుతున్నారన్నారు. హమాలీల వేతన ఒప్పందాలు వ్యాపార వర్గాల దయాదాక్షిణ్యాలపై ఆధారపడి పని భద్రత లేక తీవ్రంగా నష్టపోతున్నారన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం కూడా ఇదే ధోరణితో వ్యవహరిస్తుందన్నారు. టీయూసీఐ నాయకులు షేక్.లాల్‌మియా, పఠాన్ నాగూల్ మీరా, రమణ, రామకృష్ణ, రాఘవరావు, నాగేశ్వరరావు, రంగారావు పాల్గొన్నారు.



పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న శ్రీనివాసరావు

'ప్రభుత్వ ఆస్పత్రుల్లో కాన్పుల సంఖ్య పెంచాలి'



వైద్యసిబ్బందితో మాట్లాడుతున్న శశిశ్రీ

ముదిగొండ, ఫిబ్రవరి 18 (ఆంధ్రజ్యోతి): ప్రభుత్వ ఆసుపత్రుల్లో కాన్పుల సంఖ్య పెంచాలని టాస్క్‌ఫోర్స్ టీం లీడర్ కె.శశిశ్రీ సూచించారు. మంగళవారం స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా ఆస్పత్రులో డెలివరీలు, ల్యాబ్, ఫార్మసీ, వ్యాక్సిన్ రికార్డులను పరిశీలించారు. ప్రభుత్వ ఆసుపత్రులపై ప్రజలకు నమ్మకం కలిగేంచేలా వైద్యసేవలందించాలని సిబ్బందిని ఆదేశించారు. కార్యక్రమంలో అసోసియేట్ ప్రొఫెసర్ విజయ్‌కుమార్, ఎం.తిరుపతి, మండల వైద్యాధికారి అరుణాదేవి, డీపీవో దుర్గా, మోహన్, ఖాదర్‌బీ, రామారావు, రాణి పాల్గొన్నారు.

సభ్యత్వ నమోదు పురస్కారం

వైరా, ఫిబ్రవరి 18 (ఆంధ్రజ్యోతి): వైరా నియోజకవర్గ టీడీపీ నాయకులు పార్టీ సభ్యత్వ నమోదు పురస్కారాన్ని అందుకున్నారు. మంగళవారం హైదరాబాబద్‌లోని ఎన్టీఆర్ భవన్‌లో అడహక్ కమిటీ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని నిర్వహించారు. వైరా నియోజకవర్గంలో 7,200కు పైగా టీడీపీ సభ్యత్వాలు నమోదు చేయించినందుకుగానూ ఆపార్టీ నియోజకవర్గ కన్వీనర్ చెరుకూరి చలపతిరావుకు పురస్కారాన్ని ఆపార్టీ పొలిటిబ్యూరో సభ్యుడు బక్కని నర్సింహులు, అశోక్‌కుమార్ గౌడ్, టీటీడీ మెంబర్ నర్సిరెడ్డి అందజేశారు. వైరా మండలంలోనే 3300కుపైగా సభ్యత్వాలు నమోదు చేయడం పట్ల అభినందించారు. టీడీపీ మండల అధ్యక్షుడు కిలారు సురేందర్ తెలుగుయువత అధ్యక్షుడు నూకవరపు అయ్యప్పచౌదరి పాల్గొన్నారు.

ఉచిత కంటి వైద్యశిబిరం

ఎర్రుపాలెం, ఫిబ్రవరి18(ఆంధ్రజ్యోతి): మండలంలోని ఎర్రుపాలెం, రామచంద్రాపు రంలో బీజేపీ దళిత మోర్చా ఆధ్వర్యంలో ఉ చిత కంటి వైద్యశిబిరం మంగళవారం నిర్వహించారు. శరత్ మాక్స్ విజన్ కంటి సూపర్‌స్పెషాలిటీ హాస్పిటల్ వైద్య సిబ్బంది 150 మందికి ఉచితంగా కంటి పరీక్షలు నిర్వహించి సంబంధిత మందులు కళ్లజోళ్లను అం దించారు. ఈకార్యక్రమంలో డాక్టర్ దేవేం ద్ర, బీజేపీ పార్టీ మండల అధ్యక్షుడు నూతక్కి నరసింహారావు, దళితమోర్చా జిల్లా కార్యదర్శి దేవరకొండ కోటేశ్వరరావు, కంటి వైద్యులు ప్రశాంత్, పాషా, బీజేపీ నాయకులు పుప్పాల బొల్లయ్య, కన్నా రామకృష్ణ, బానావత్ ప్రేమ్‌కుమార్, ఈశ్వరయ్య, కృష్ణారెడ్డి, కత్తి, రవి తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులు లక్ష్యంతో ముందుకు సాగాలి: ఏటీడీవో



మాట్లాడుతున్న ఏటీడీవో జహీరుద్దీన్

ఏన్కూరు, ఫిబ్రవరి18(ఆంధ్రజ్యోతి): విద్యార్థులు లక్ష్యంతో ముందుకు సాగాలని అసిస్టెంట్ ట్రైబల్ డెవలప్‌మెంట్ అధికారి జహీరుద్దీన్ అన్నారు మంగళవారం మూలపోచారం ఆశ్రమ పాఠశాలలో కెరీర్‌గైడెన్స్‌పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ చిన్ననాటి నుంచే నైతిక విలువలను అలవర్చుకోవాలని కోరారు. చెడుఅలవాట్లకు దూరంగా ఉండాలన్నారు. ఈకార్యక్రమంలో పాఠశాల హెచ్‌ఎం జి.నాగరాజు, ఏఈ విజయ్, అటవీ శాఖ బీట్ ఆఫీసర్ చందునాయక్, సిద్దరావు, పోలీసు కానిస్టేబుళ్ల కొండయ్య,వెంకటేశ్వర్లు, ఆరోగ్య సిబ్బంది డి. కరుణ పాల్గొన్నారు.

లాభదాయమైన పంటలను సాగు చేయాలి

» కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్



చీమలపాడులో రైతులతో మాట్లాడుతున్న కలెక్టర్

కారేపల్లి, ఫిబ్రవరి18(ఆంధ్రజ్యోతి): గిరిజనప్రాంతాల రైతులు తమకులాభాలు సమకుర్చే పంటలను సాగు చేస్తు మరింత అభివృద్ధి చెందాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు.మంగళవారం మండల పరిధిలోని చీమలపాడు గ్రామంలో పర్యటించారు.ఈసందర్బంగా చెట్టుకింద పట్టవేయించుకుని కిందకుర్చోని పలువరు రైతులతో ముచ్చటించారు.రైతులు వ్యవసాయంతో మరింత లాభాదాయంకగా ఉండాలంటే ప్రభుత్వం ఎమిచేయాలని,ఆయన రైతులను అడిగారు.ప్రతి ఏడాది వేసినపంటలనే కాకుండా రైతులకు అధికాదాయం వచ్చే పంటలను సాగుచేయాలన్నారు.ఆయిల్‌ఫాం, వివిధ రకాలపండ్లతోటల సాగుపై దృష్టిసారించాలన్నారు. సోలార్ సిస్టంద్వార విద్యుత్‌ను ఆదచేయడంతోపాటు,పంటచేనుచుంటు రక్షణగా ఏర్పాటచేసుకోవాలన్నారు.

తామ పంటలుసాగుచేసుకుంటన్న ప్రాంతల్లో బోర్లువేయించుకున్నామని,విద్యుత్ సౌకర్యం కల్పించకుండ ఫారెస్టుసిబ్బంది అడ్డుకుంటున్నారని రైతులు కలెక్టర్ దృష్టికితీసుక వెళ్ళారు.ఈవిషయంపై డిఎవ్‌తో మాట్లాడివిద్యుత్ సౌకర్యం కల్పిస్తామన్నారుఅవసరమైతే సోలార్ ప్యానెల్లు ఏర్పాటుకు కృషిచేస్తామన్నారు..అనంతరం ఆయన రైతులు సాగుచేసిన ఫ్రూట్‌డ్రాగెన్,ఆయిల్‌ఫామ్, అంతరపంటలను రైతులు,ఇతర శాఖలకు సంబంధించిన అధికారులతో కాలినడకన వెళ్ళి పరిశీలించారు. డ్రాగెన్‌ఫ్రూట్ పంటసాగుచేసిన శ్రీనివాస్‌రావు అనే రైతుకు చెందిన పంటను, ఆయిల్‌ఫామ్ సాగుచేసిన వెంకటేశ్వరరావు పంటలను కలెక్టర్ పరిశీలిం చారు. కలెక్టర్ వెంట జిల్లా వ్యవసాయశాఖ అధికారి డి.పుల్లయ్య, మండల తహసీల్దార్ సంపత్ కుమార్, ఎంపీడీవో సురేందర్, విద్యుత్ శాఖ ఏడి ఆనంద్, ఉద్యానవన శాఖ అధికారి వేణు,ఏడిఏ కరుణశ్రీ,కార్యదర్శి రామాకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

నైపుణ్యంతో వృత్తిలో రాణించాలి: డీఎం



శిక్షణ తరగతుల్లో పాల్గొన్న ఆర్టీసీ సిబ్బంది

సత్తుపల్లి, ఫిబ్రవరి 18 (ఆంధ్రజ్యోతి): నైపుణ్యంతో వృత్తిలో రాణిస్తూ తోటి సిబ్బందితో ఐక్యంగా, ప్రయాణికులతో మర్యాదగా ప్రవర్తిస్తే సంస్థకు అధికలాభాలను తెచ్చిపెట్టవచ్చునని సత్తుపల్లి ఆర్టీసీ డీఎం యూ.రాజ్యలక్ష్మి అన్నారు. డిపోలో మంగళవారం నుంచి 4రోజుల పాటు నిర్వహించే శిక్షణా తరగతులను ప్రారంభించి, పవర్‌పాయింట్ ద్వారా అవగాహన కల్పించారు. సిబ్బందిలో నైపుణ్యం పెంపొందిస్తూ సొంతదారుని భావన కల్పించి సంస్థ అభివృద్ధికి ఉపయోగపడేలా శిక్షణా తరగతులు సాగుతాయన్నారు. సిబ్బందికి సొంతదారుని భావన కలిగే విధంగా ఉదాహరణాలతో కూడిన ఆటలను ఆడించి గెలుపొందిన వారికి బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో అధికారులు, ఆర్టీసీ సిబ్బంది పాల్గొన్నారు.

ఆర్థికసాయం అందజేత



సహాయం అందిస్తున్న బాధ్యులు

సత్తుపల్లిరూరల్, ఫిబ్రవరి 18 (ఆంధ్రజ్యోతి): ఆయా కారణాలతో మృతిచెందిన ఆర్యవైశ్యుల కుటుంబాల దహన సంస్కారాలకు ఆదుకునేందుకు ఆర్థిక సహాయం అందిస్తున్నట్లు వాసవీక్లబ్ ఖమ్మం జిల్లా 106ఏ గవర్నర్ కొత్త వెంకటేశ్వరరావు అన్నారు. మండలంలోని కాకర్లపల్లిలో మృతిచెందిన పరిటాల వరలక్ష్మి భౌతికకాయాన్ని మంగళవారం సందర్శించి ఆమె కుటుంబ సభ్యులను ఓదార్చి రూ.20వేల ఆర్థిక సహాయాన్ని అందజేశారు. కార్యక్రమంలో గంగిశెట్టి గంగాధర్ జగదీష్, మాశెట్టి వరప్రసాద్, గుంటుపల్లి దివాకర్‌గుప్తా, పసుమర్తి రామ్మోహనరావు, వెంకటేశ్వరరావు, దూపకుంట్ల వీరరాఘవులు, ఇరుకుళ్ల రామకృష్ణ, కర్నాటపు మురళీ, మాడ సాయిరాం, వేములల లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు.

దుమ్మూధూళిని అరికట్టేలా చర్యలు తీసుకుంటాం

» సింగరేణి డైరెక్టర్ వెంకటేశ్వర్లు



అధికారులకు సూచనలిస్తున్న డైరెక్టర్ వెంకటేశ్వర్లు

సత్తుపల్లి, ఫిబ్రవరి 18 (ఆంధ్రజ్యోతి): కోల్ హ్యాండ్లింగ్ ప్లాంట్ వద్ద బొగ్గు లోడింగ్ సమయంలో వెలువడే దుమ్మూదూళిని అరికట్టేలా చర్యలు తీసుకోవాలని సింగరేణి డైరెక్టర్ (ప్రాజెక్ట్-ప్లానింగ్) కే.వెంకటేశ్వర్లు అధికారులను సూచించారు. మంగళవారం ఆయన ఆకస్మికంగా మండలంలోని కిష్టారంలోని జేవీఆర్ సీహెచ్‌పీని సందర్శించి తనిఖీ చేశారు. ఈ సందర్భంగా సీహెచ్‌పీ నందు ఉత్పత్తి అయిన బొగ్గు రవాణా, కోల్ రిసీవింగ్ కాంప్లెక్స్ వద్ద బొగ్గు అన్‌లోడింగ్ చేసే సమయంలో వచ్చే సమస్యలను గురించి అధికారులతో చర్చించారు. ప్రైమరీ కోల్ క్రషర్ ఏరియా, సీహెచ్‌పీలోని డిశ్చార్జ్ పాయింట్లను తనిఖీచేసి పలు సూచనలు చేశారు. కార్యక్రమంలో కొత్తగూడెం ఏరియా జీఎం షాలెంరాజు, జీఎం (సివిల్) టీ.సూర్యనారాయణ, ఎస్‌టటు జీఎం జీవీ.కోటిరెడ్డి, ఏజీఎం(సివిల్) సీహెచ్.రామకృష్ణ, ప్రాజెక్టు ఆఫీసర్లు ఎస్వీఆర్.ప్రహ్లద్, ఎంవీ.నరసింహారావు, ఇన్‌చార్జి కే.సోమశేఖర్ పాల్గొన్నారు.

హామీలను అమలు చేసేంతవరకు పోరాటం

» రైతు కూలి సంఘం జిల్లా నాయకుడు షేక్ ఖాసీం

కొణిజర్ల, ఫిబ్రవరి18(ఆంధ్రజ్యోతి): కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేసేంతవరకు పోరాడాలని అఖిలభారత రైతు కూలి సంఘం జిల్లా నాయకుడు షేక్ ఖాసీం పిలుపునిచ్చారు. ఈనెల 20న హైదరాబాద్‌లో ధర్నాచౌక్‌లో నిర్వహించే ధర్నాలో అన్నివర్గాల ప్రజల పాల్గొని విజయవంతం చేయాలని కోరుతూ మంగళవారం మండలంలోని రామనర్సయ్యనగర్, గుబ్బగుర్తి, సాలెబంజర గ్రామాలలో పర్యటించి పోస్టర్‌లను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో భాష, కిషన్, లచ్చన్న, ఖాసీం ఖాన్, పవన్, రమేష్, సైదా, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

ఏఐహెచ్‌ఆర్ కల్లూరు అధ్యక్షుడిగా నాగేశ్వరరావు

కల్లూరు, ఫిబ్రవరి 18(ఆంధ్రజ్యోతి): కల్లూరు మండల అఖిల భారత మానవ హక్కుల పరిషత్(ఏఐహెచ్‌ఆర్) అధ్యక్షుడిగా సాతునూరి నాగేశ్వరరావు నియమితులయ్యారు. మంగళవారం ఏఐహెచ్‌ఆర్ రాష్ట్ర అధ్యక్షుడు కటూకూరి రత్న తారక రాజన్న, జిల్లా అధ్యక్షుడు వినుకొండ శ్రీనువాసరావు చేతుల మీదుగా నాగేశ్వరరావుకు నియామక పత్రాన్ని అందజేశారు. తన నియామకానికి సహకరించిన కెఆర్‌టి రాజన్న, వినుకొండ శ్రీనువాసరావులకు నాగేశ్వరరావు కృతజ్ఞతలు తెలిపారు.

బదిలీపై వెళ్తున్న ఎంఈవోకు సన్మానం

ఏన్కూరు, ఫిబ్రవరి18(ఆంధ్రజ్యోతి): ఎంఈవో దుగ్గిరాల జయరాజు సేవలు శ్లాఘనీయమని పలువురు వక్తలు పేర్కొన్నారు. బదిలీపై కారేపల్లి మండలం వెళ్లిన ఎంఈవో జయరాజును స్థానిక రైతువేదికలో మంగళవారం ఘనంగా సన్మానించారు. ఈసందర్భంగా ఎంఈవో శ్రీనివాస్ మాట్లాడుతూ బదిలీపై వెళ్లిన జయరాజు గత 9 ఏళ్లుగా విద్యాభివృద్ధికి కృషిచేశారని తెలిపారు. ఈకార్యక్రమంలో హెచ్‌ఎం కూరాకుల సైదయ్య, మన్మోహన్‌రెడ్డి, రహీంబీ, ఉపాధ్యాయులు చైతన్యభారతి, రామచంద్రు, పుల్లయ్య, బత్తుల వెంకటేశ్వర్లు, చింత రాజు, జర్పల శ్రీను, సీఆర్పీలు లచ్చిరాం, కృష్ణప్రసాద్, శివాజీ, గిరి, లత తదితరులు పాల్గొన్నారు.

ప్రణాళికతో చదివితే విజయాలు సాధ్యం

సత్తుపల్లి, ఫిబ్రవరి 18 (ఆంధ్రజ్యోతి): ప్రణాళిక ప్రకారం విద్యార్థులు చదివితే విజయాలు సాధ్యమవుతాయని వేంసూరు మండల పోస్ట్‌మాస్టర్ టీ.సురేష్ అన్నారు. మంగళవారం స్థానిక జేవీఆర్ (అటానమస్) ప్రభుత్వ కళాశాలలో టీఎస్‌కేసీ సెల్ ఆధ్వర్యంలో నో అబౌట్ స్టాఫ్ సెలక్షన్ కమిషన్ (ఎస్ఎస్‌సీ)అనే అంశంపై నిర్వహించిన వర్క్‌షాప్‌లో ఆయన పాల్గొని మాట్లాడారు. విద్యార్థులను విజయతీరాలకు చేర్చేందుకు టీఎస్‌కేసీ అన్ని విధాలుగా సహకారం అందిస్తుందని కన్వీనర్ డా.కే.పద్మారాణి అన్నారు. అనంతరం ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు ప్రశంసాపత్రాలను అందజేశారు. కార్యక్రమంలో ప్రిన్సిపల్ డా.ఎన్.గోసి, వైస్ ప్రిన్సిపల్ పీర్‌సాహెబ్, వై.మహేష్, ఎ.మాధవి, వీ.వెంకటేశ్వరరావు, కే.కోటేశ్వరరావు పాల్గొన్నారు.

తాగునీటి సమస్య రావొద్దు: ఎంపీడీవో

కొణిజర్ల, ఫిబ్రవరి18(ఆంధ్రజ్యోతి): వేసవికాలం దృష్ట్యా గ్రామాలలో తాగునీటి సమస్యను రానివొద్దని, ముందుస్తుగా ప్రణాళికలను సిద్ధం చేయాలని ఎంపీడీవో రోజారాణి పంచాయతీ కార్యదర్శులకు సూచించారు. మంగళవారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో మండలంలోని 27 గ్రామ పంచాయతీల కార్యదర్శులతో మిషన్ భగీరథ ఏఈలతో నిర్వహించిన కలిసి సమీక్షా సమావేశంలో పాల్గొని మాట్లాడారు. ఈ కార్యక్రమంలో మిషన్ భగీరథ గ్రిడ్ ఏఈ సురేష్, ఇంట్రా ఏఈ శిరీష తదితరులున్నారు.

విద్యార్థులకు అభినందనలు

సత్తుపల్లిరూరల్, ఫిబ్రవరి 18 (ఆంధ్రజ్యోతి): ఇటీవల ప్రకటించిన జేఈఈ మెయి న్-2025 ఫలితాలలో స్థానిక తెలంగాణ మైనార్టీ గురుకుల కళాశాల విద్యార్థులు అత్యుత్తమ ఫలితాలు సాధించారు. ఈ సందర్భంగా మంగళవారం బీ.లక్ష్మణ్ (42%), టీ.మోక్షిత్‌తేజ (73%)లను కళాశాల ప్రిన్సిపాల్ కే.వెంకటరామయ్య, అధ్యాపకులు అభినందించారు. ప్రతిఏటా రాష్ట్ర, జాతీయ స్థాయి పోటీ పరీక్షల్లో మంచి ర్యాంకులు సాధించేలా శిక్షణ ఇస్తున్నామన్నారు.



విద్యార్థులను అభినందిస్తున్న ఉపాధ్యాయులు

తన భూమిని అమ్మేశారని ఫిర్యాదు

మధిర రూరల్, ఫిబ్రవరి 18 (ఆంధ్రజ్యోతి): తమ పేరుమీద ఉన్న ఎకరం 70కుంటల భూమికి తప్పుడు పత్రాలు సృష్టించి తన భూమిని అమ్మేశారని మధిర మునిసిపాలిటీ పరిధిలోని అంబారుపేట గ్రామానికి చెందిన పోతినేని కోటేశ్వరరావు అనే రైతు మధిర టౌన్ పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశాడు. మంగళవారం కోటేశ్వరరావు విలేకరులతో మాట్లాడుతూ అంబారుపేట రెవెన్యూలో తన తల్లి అయిన పోతినేని సరోజనమ్మ పేర 68ఈ సర్వేనెంబర్‌లో 37కుంటల సర్వే భూమి, 68ఏ సర్వేనెంబర్‌లో మరో 37కుంటల భూమి మొత్తం ఎకరం 70కుంటల భూమి కలగదని తెలిపారు. అనాదిగా గత 50సంవత్సరాల నుంచి రెవెన్యూ రికార్డుల్లో తమ తల్లి పేరే నమోదైందని పేర్కొన్నారు. 2022లో తల్లి సరోజనమ్మ మరణిస్తే ఆపొలం తన పేరున ఎక్కించుకొనేందుకు రెవెన్యూ అధికారులకు దరఖాస్తు చేసుకోగా తమ భూమినిని కాజేసిన విషయం బయటపడిందన్నారు. గ్రామానికి చెందిన లగడపాటి లింగయ్య, ఈదర లక్ష్మీలు కలిసి తమ తల్లి పేరు మీద ఉన్న ఎకరం 70సెంట్ల భూమిని తప్పుడు పత్రాలు సృష్టించి పాస్‌బుక్ పొందారని తెలిపారు. ఈభూమిని 2021లోనే గుట్టుచప్పుడుగా ఖమ్మానికి చెందిన ఓ రియల్టర్‌కు విక్రయించారన్నారు. ఇది దారుణమని, ఏళ్ల తరబడి తమ పేరు మీదున్న భూమిని తప్పుడు పత్రాలు సృష్టించి అమ్ముకోవడం అన్యాయమన్నారు. ఇప్పటికే ఈ విషయంపై మండల, జిల్లా రెవెన్యూ అధికారులకు ఫిర్యాదు చేశామన్నారు. తనను మోసిన లింగయ్య, లక్ష్మీపై చర్యలు తీసుకోవాలని కోరారు. తప్పుడు పత్రాలతో పొందిన పాస్ పుస్తకాన్ని రద్దు చేయాలని, వీరి వద్ద నుంచి స్థలం నుంచి స్థలం కొన్నవారి రిజిస్ట్రేషన్ కూడా రద్దు చేయాలని డిమాండ్ చేశారు.



పోలింగ్ స్టేషన్ పరిశీలిస్తున్న మండల ప్రత్యేకాధికారి విజయభాస్కర్‌రెడ్డి

ఎమ్మెల్సీ పోలింగ్‌స్టేషన్ పరిశీలన

బోనకల్, ఫిబ్రవరి 18(ఆంధ్రజ్యోతి): బోనకల్ ఉన్నత పాఠశాలలో మంగళవారం ఎమ్మెల్సీ పోలింగ్ స్టేషన్‌ను మండల ప్రత్యేకాధికారి కదారు విజయభాస్కరరెడ్డి పరిశీలించారు. అన్ని రకాల వసతుల కల్పన గురించి అడిగి తెలుసుకున్నారు. అనంతరం తహసీల్దార్ కార్యాలయ ఆవరణలో ఇందిరమ్మ మోడల్ ఇంటి నిర్మాణ పనులను పరిశీలించారు. ఆయన వెంట తహసీల్దార్ అనిశెట్టి పున్నమ్ చందర్, గిర్దావర్ గుగులోతు లక్ష్మణ్, హెచ్‌ఎం గోపిచంద్ తదితరులున్నారు.